

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర
# రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

మేడ్చల్-మల్కాజ్‌గిరి | ఆదివారం | 01.02.2026 | సంపుటి : 3 | సంచిక :1 | పేజీలు : 8 | వెల : 2/-
MEDCHAL-MALKAJGIRI | Sunday | 01.02.2026 | volume : 3 | Issue : 1 | Pages : 8 | Cost : 2/-

**విలేకరులు కావలెను**
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9182 474 575




## ఉదయం 11 గంటలకు
# బడ్జెట్ ప్రసంగం

**నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్**

**ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్**

**ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు**

న్యూఢిల్లీ, జనవరి 31 : కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం

-మిగతా 2 లో..

## స్థానికంగా గెలిచే వారికే
# పార్టీ అండ

## గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

**రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి**

**కాంగ్రెస్ నేతలకు సూచించిన సీఎం రేవంత్‌రెడ్డి**



**మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు.**

**నామినేషన్ల పక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచర ణపై పార్లమెంట్ నియోజ కవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి.**

హైదరాబాద్, జనవరి 31 : ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్‌ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28

-మిగతా 2 లో..



## మిత్ర దేశాల వద్ద అప్పులు అడగటం

**సిగ్గుగా అనిపించింది**

**పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్**



## ఫెడ్ రిజర్వ్ ఛైర్మన్‌గా
# కెవిన్ వాష్

- ట్రంప్ ప్రకటనతో అనూహ్య మార్పులు
- బంగారం, వెండి ధరలపై తీవ్ర ప్రభావం

# నందినగర్ ఇంటికి నోటీసులు ఎలా అతికిస్తారు



## సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

**అయినా మీకు విచారించే అధికారం లేదు**

**ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను**

**నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు**

**ఎసిపికి తనను విచారించే అధికారమే లేదు**

**జూబ్లీహిల్స్ ఎసిపికి మాజీ సిఎం కెసిఆర్ లేఖ**

**నేటి విచారణకు అందుబాటులో ఉంటానని వెల్లడి**

హైదరాబాద్, జనవరి 31 : జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని

-మిగతా 2 లో..



# జనజాతరను తలపించిన మేడారం

**వన ప్రవేశం చేసిన దేవతలు**

ములుగు, జనవరి 31 : బుధవారం సారలమ్మ రాక తర్వాత మహాజాతర లాంఛనంగా ప్రారంభమై ఆ మరుసటి రోజు సమ్మక్కను గద్దెపైకి తీసుకురాగా శుక్రవారం శనివారం అశేష భక్త జనం వన దేవతలకు


-మిగతా 2 లో..

## ఈయూతో ఒప్పందంతో
# దేశానికి మేలు

**అమెరికాతో ఒప్పందంపై తొందరేంలేదు**

**అమలయ్యే తేదీని త్వరలో ప్రకటిస్తాం**

**వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ వెల్లడి**



న్యూఢిల్లీ, జనవరి 31: ఇటీవల భారత్ యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పరిణామం తర్వాత అమెరికాతో కూడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్ కుదుర్చుకుంటుందా? అనే ప్రశ్నకు భారత వాణిజ్య

-మిగతా 2 లో..



## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 130 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 157 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 228 (కిలో) |
| స్కిన్ లెస్ | 259 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹74



**నేడు నిరసనలకు**
## కేటీఆర్ పిలుపు

**కేసీఆర్‌ను నోటీసుల పేరుతో వేధింపులు**

హైదరాబాద్, జనవరి 31 : సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా కేసీఆర్‌ను వేధిస్తున్నందుకు నిరసనగా ఆదివారం

-మిగతా 2 లో..

# రూ.11,460 కోట్ల బడ్జెట్ ప్రకటన


**జీహెచ్‌ఎంసీ బడ్జెట్‌కు ఆమోదం**

**ఫిబ్రవరి 10తో ముగియనున్న పదవీకాలం**

హైదరాబాద్, జనవరి 31 : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం

-మిగతా 2 లో..



## పుష్కరఘాట్లు, రహదారుల విస్తరణపై దృష్టి

**గోదావరి పుష్కరాలకు సిద్ధం కండి**

**త్వరితగతిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి**

**దేవాలయాల్లో వసతులపై దృష్టి పెట్టి ముందుకు సాగాలి**

**రాష్ట్రంలో రోడ్ల నిర్వహ; మరమ్మత్తులకు పెద్దపీట**

**2036 ఒలింపిక్స్ నాటికి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలి**

**విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సిఎస్ సమీక్ష**

హైదరాబాద్, జనవరి 31 : వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాలకు పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ఇతర మౌలిక వసతుల కల్పనకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. గోదావరి నది తీరంలో దాదాపు 69 ప్రాంతాలలో 74 పుష్కర ఘాట్లను

-మిగతా 2 లో..

## గెలుపు గుర్రాలకే
# కాంగ్రెస్ టిక్కెట్లు

(మొదటిపేజీ తరువాయి)



అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థు లు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబ ల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి‘ అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల పక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

## అమెరికాతో ఒప్పందంపై
# తొందరేంలేదు?

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి పియూష్ గోయల్ లేదని జవాబిచ్చారు. ఆయన ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు. రష్యాతో చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా 50 శాతం పన్నుల్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికా బెదిరింపులకు లొంగి.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి భారత్ లొంగిపోయిందనే వార్తలొచ్చాయి. అయితే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ముగింపు దిశగా సాగుతుందని పీయుష్ గోయల్ తాజాగా అన్నారు. ఇయుతో భారత్ కుదుర్చుకున్నది మంచి ఒప్పందం. ఈ ఒప్పందం విషయంలో మేము చాలా చురుగ్గా పాల్గొన్నాము. ఈ ఒప్పందం విషయంలో ఇరుపక్షాలు సంతృప్తి చెందాయి. ఈ ఒప్పందం ఎప్పుడు అమల్లోకి వస్తుందో తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన ఈ ఇంటర్వ్యూలో చెప్పారు. కాగా, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం చేసుకుంటుందా? అని ప్రశ్నించగా.. అమెరికాతో ఒప్పందం విషయంలో కానీ.. ఆ దేశంతో పరిష్కరించుకోవాల్సిన సమస్యలు కానీ ఏమీ లేవని నేనకుటున్నాను. కానీ ప్రస్తుతం మేము అమెరికాతో ఒప్పందం చేసుకోకూడదని అనుకుంటున్నాము. ఆ దేశంతో ఒప్పందం ముగించాలనే ఆలోచిస్తున్నాము అని గోయల్ అన్నారు.,÷నడా ప్రధాని మార్క్ కార్నీ ఈ ఏడాది మార్చిలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో కెనడాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశముందని గోయల్ తెలిపారు.

## కేసీఆర్‌ను నోటీసుల పేరుతో వేధింపులు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు నేతలు నిరసన ప్రదర్శనలు చేయాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం రాష్ట్రమంతటా శాంతియ-ుతంగా ఆందోళనలకు దిగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 12 వేలకుపైగా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని సూచించారు. నిరసనల్లో భాగంగా ప్రతి మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీలు నిర్వహించనున్నాయి. నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నారు. ధర్నాలు, రాస్తారోకోల ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయనున్నారు. మాజీ మంత్రులు, సీనియర్ నేతలు, పార్టీ శ్రేణులు ఆందోళనల్లో పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నిరసనలు శాంతియుతంగా చేయాలని, పోలీసులతో ఘర్షణలు వద్దని సూచించారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి
### గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి
### మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జనవరి 31 :** కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధా నాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతు న్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన




వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

# గోదావరి పుష్కరాలకు సిద్ధం కండి

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరితగతిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి తగు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు. విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా ఈ రోజు రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీస్ లు, రవాణా, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఉన్నతాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పన, పరిపాలన వ్యవస్థ పై సమీక్షించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రాష్ట్రంలోని ఇతర ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న వసతులు, భద్రత, పారిశుద్ధ్యం, ప్రసాదాల పంపిణీ, రవాణా సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా యాదగిరి గుట్ట, వేములవాడ, భక్తుల రద్దీ ఉండే ఇతర ఆలయాల్లో దర్శన క్యూల నిర్వహణ, పార్కింగ్, త్రాగునీరు, టాయిలెట్స్, పరిసరాల పరిశుభ్రత నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా చేనేత కళాకారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించాలని సూచించారు. రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ సమీక్షా సమావేశంలో భూ భారతి రికార్డుల నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవలు, భూ సర్వేలు, సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇ-ఫైలింగ్, లైసెన్స్డ్ సర్వేయర్లు, 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యసాధన, తదితర అంశాలపై సమీక్షించారు. క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, సెట్విన్, రాష్ట్ర మ్యూజియమ్స్ అభివృద్ధి, ఆయా శాఖల పనితీరుపై సి.ఎస్ సమీక్షించారు. ప్రస్తుత కార్యక్రమాల అమలు స్థితి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల, తెలంగాణ 2047 విజన్ లక్ష్య సాధన పై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో రాబోయే 2036 ఒలింపిక్స్ నాటికి రాష్ట్రంలో అంతర్జాతీయ క్రీడాకారులను అధిక సంఖ్యలో తయారు చేసే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ విధంగా క్రీడల అభివృద్ధికి యువతను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల వైపు మరింత ఆకర్షించే విధంగా విధానాలను రూపొందించాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. యువజన సర్వీసులు శాఖ ద్వారా అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ శిక్షణ, యువత సంక్షేమ కార్యక్రమాలు లక్ష్య సాధనలో ఉండేలా పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రోత్సహించే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ సదుపాయాలు, ప్రోత్సాహకాలు, అవార్డులు, ఆర్థిక సహాయంపై సమీక్ష జరిపి ప్రతిభావంతులైన క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం కప్ వాట్సాప్ యాప్ ను ఆవిష్కరించారు. పర్యాటక రంగంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించాలని అన్నారు. రవాణా, రోడ్లు భవనాలు శాఖ సమావేశంలో రాష్ట్ర రహదారుల నిర్మాణం, నిర్వహణ, ప్రభుత్వ భవనాల నిర్మాణ పురోగతి, నాణ్యత ప్రమాణాలు, ప్రజలకు అందిస్తున్న సేవల సామర్థ్యం తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి సమగ్రంగా సమీక్షించారు. రహదారుల అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమని, ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలను అనుసంధానించే రహదారుల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ విభాగంలో చేపట్టిన పలు ప్రభుత్వ ఆసుపత్రులు వరంగల్, ఎల్.బి.నగర్, ఆల్వాల్, సనత్ నగర్, న్యూ ఉస్మానియా, హైకోర్టు నూతన భవనం, భవన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖకు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని, వాహనాల నమోదు, డ్రైవింగ్ లైసెన్సులు, రహదారి భద్రత చర్యల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, మిషన్ భగీరథ శాఖల పనితీరు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామ పంచాయతీల పనితీరు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు పురోగతి, గ్రామీణ రహదారుల అభివృద్ధి, మహిళ సంఘాల బ్యాంక్ లింకేజ్, తదితర అంశాలపై సి.ఎస్ సమీక్షించారు.

## వన ప్రవేశం చేసిన దేవతలు

(మొదటిపేజీ తరువాయి)

మొక్కులు సమర్పించారు. భక్తులు పోటెత్తడంతో మేడారం జనజాతరను తలపించింది. భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి బంగారం తులా భారం మొక్కులు సమర్పించారు. జాతర నేపథ్యంలో భక్తిశ్రద్ధలతో వనదేవతలకు దేశం నలుమూలల నుండి వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించారు. శనివారం ఇద్దరు తల్లులు కన్నెపల్లికి సారలమ్మ చిలకలగుట్టకు సమక్క పగిడిద్దరాజు గోవిందరాజులను గద్దెలపై నుంచి ఆదివాసీ పూజారులు వారి వారి ఆలయాలకు తీసుకెళ్లారు. సమ్మక్క ప్రతిరూపమైన కుంకుమభరిణెతో సాయంత్రం ప్రారంభమై సూర్యాస్తమయం తర్వాత పూజారులు రాత్రి 7.55 నిమిషాలకు వన ప్రవేశం చేయడంతో జాతర ముగిసింది.

## జీహెచ్ఎంసీ
# బడ్జెట్‌కు ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపింది. గ్రేటర్ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. బడ్జెట్ పద్దుల్లో జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లుగా చూపారు. ఇందులో జీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు, రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు, జీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లుగా చూపారు. కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లుగా చూపారు. విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు.

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శిం చారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతి పక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ



మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 అసఖఅ నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశిరచిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు.'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు, అది చెల్లదు. మీరు ఇచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను ఉల్లంఘించడమే. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎలక్షన్ అఫిడవిట్‌లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం. అక్కడే నా స్టేట్‌మెంట్ రికార్డ్ చేయవలసిన బాధ్యత మీపై ఉన్నది' అని పేర్కొన్నారు.

# స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌పై పోలీసులకు అవగాహన ఉందా?

- కేసీఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు?
- పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం?
- తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా?
- ఎక్స్ వేదికగా మండిపడ్డ కేటీఆర్




**హైదరాబాద్, జనవరి 31 :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.



## కరీంనగర్ మేయర్ సీటు మాదే

### కేంద్రమంత్రి బండి సంజయ్ ధీమా

**కరీంనగర్, జనవరి 31 :** కరీంనగర్ మేయర్‌తో పాటు మూడు చైర్మన్ పీఠాలు తమవేనని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం,కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంచార్జులు, కన్వీనర్లు, కో కన్వీనర్ల సమావేశంలో బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే మా లక్ష్యం. గెలిచే చోట కార్యకర్తలకే సీట్లు ఇస్తున్నాం. గెలిచే అవకాశం లేనిచోట మాత్రమే ప్రత్యామ్నాయ నేతలకు టిక్కెట్లుటిక్కెట్ రాని వారికి నామినేటెడ్, పార్టీ పదవులతో న్యాయం చేస్తాం. తొందరపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. తప్పుడు ప్రచారాలు నమ్మకండి. డివిజన్లలో అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీని గెలిపించండి' అని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగింది. శనివారం డివిజన్ల వారీగా వచ్చిన నామినేషన్లను వేరు చేసి ఒక్కొక్కటిగా రిటర్నింగ్, సహాయ అధికారులు పరిశీలించారు. మొత్తం 1,257 నామినేషన్లు వచ్చాయి. దీనికి 736 మంది దరఖాస్తు చేశారు.

## ఏప్రిల్ కల్లా అయోధ్య రామాలయం పూర్తి

### నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా

**అయోధ్య, జనవరి 31 :** ఉత్తరప్రదేశ్ అయోధ్యలోని రామాలయ నిర్మాణ పనులన్నీ ఏప్రిల్ 30వ తేదీతో పూర్తికానున్నట్టు రామాలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మార్చి 19న అయోధ్యలో పర్యటించనున్నారని, ఇందుకు రాష్ట్రపతి తమ సమ్మతి తెలిపారని చెప్పారు. రూ. 1,900 కోట్ల అంచనా వ్యయంతో రామాలయ నిర్మాణం పనులు సాగుతున్నాయి. రామాలయ నిర్మాణ కమిటీతో రెండ్రోజుల పాటు సమావేశమైన అనంతరం నృపేంద్ర మిశ్రా మీడియాతో మాట్లాడుతూ, ఆలయ నిర్మాణ పనులకు ఎల్ అండ్ టీ, టాటా కన్‌స్టలెన్సీలతో మూడేళ్ల కాలానికి ఒప్పందం చేసుకున్నామని, ఏప్రిల్ 30వ తేదీకి నాటికి పనులు పూర్తి అవుతాయని చెప్పారు. ఆ రోజుకు అన్ని పేపర్ వర్క్‌లతో పాటు బిల్ పేమెంట్ ప్రొసీజర్లు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. దాంతో ఆలయం శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ పరిధిలోకి వస్తుందని తెలిపారు. రామాలయ ప్రాజెక్టుకు రూ. 1,900 కోట్ల ఖర్చును అంచనా వేయగా, జీఎస్టీతో సహా రూ. 1,600 కోట్లు ఇప్పటికే చెల్లించామని మిశ్రా వివరించారు.



## పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భట్టి

**హైదరాబాద్:** దేశానికి స్వాతంత్ర్యం సాధించి, ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన కాంగ్రెస్ ఒకవైపు.. కార్పొరేట్ల కోసం, బడా కంపెనీల కోసం పనిచేసే భాజపా మరోవైపు ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని.. వాటిలో ఏ పార్టీ కావాలో పుదుచ్చేరి ప్రజలు నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో శనివారం ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు నిర్వహిస్తున్న పాదయాత్రలో పాల్గొని బహిరంగ సభలో మాట్లాడారు. ఇక్కడ డ్రగ్స్ మాఫియా రూ. 10 వేల కోట్ల విలువైన మత్తుపదార్థాలను దేశం మొత్తం సరఫరా చేసిందని, ఆ మాఫియాకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని, 40% నిధులు ఏ రాష్ట్రమైనా భరించలేకపోతే అక్కడ ఆ పథకం ఉండదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఇల్లు లేని వారు ఉండొద్దన్న సంకల్పంతో ఒక్కో ఇంటిని రూ. 5 లక్షలతో నిర్మిస్తున్నామని భట్టి పేర్కొన్నారు. కేరళ ఎన్నికల్లో కూడా గెలిచి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కేరళకు చెందిన దివ్యాంగ్ ఛైల్డ్, ఉమెన్ వెల్ఫేర్ సొసైటీకి చెందిన సభ్యులతో శనివారం ప్రజాభవన్‌లో ఆయన సమావేశమయ్యారు. దివ్యాంగులు కూడా సమాజంలో భాగమేనని, వారి అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అన్ని స్థానాల్లో మా పార్టీ పోటీ చేస్తోంది

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

**హైదరాబాద్:** రాష్ట్రంలోని అన్ని పురపాలికల్లో తమ పార్టీ పోటీ చేస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు పేర్కొన్నారు. 116 పురపాలికలు, 7 కార్పొరేషన్లు, 2,996 వార్డులు/డివిజన్లలో భాజపా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని వెల్లడించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో శనివారం పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "భారాస, కాంగ్రెస్‌లు ఒకే దారిలో వెళ్తున్నాయి. భారాస అమలు చేసిన నిర్ణయాలనే కాంగ్రెస్ కొనసాగిస్తోంది. ఎల్ఆర్ఎస్ పేరిట లక్షల మంది ప్రజలను భారాస ప్రభుత్వం బాధ పెట్టింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఇదే పని చేస్తోంది. 15 రోజుల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పూర్తి చేయాలి. దీనికి ఫీజును రద్దు చేసి ఉచితంగా చేయాలి. పురపాలికల్లో పాలన అస్తవ్యస్తంగా ఉంది. రాష్ట్రంలో భాజపా మరింత బలపడుతోంది. ప్రజల సమస్యలను పరిష్కరించి, బలమైన నాయకత్వాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది" అని రామచందర్‌రావు పేర్కొన్నారు.

## శంషాబాద్‌లో భారీగా గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, జనవరి 31 :** శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు శనివారం మధ్యాహ్నం భారీగా విదేశీ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసిన అధికారులు వారి వద్ద నుంచి రూ. 9.5 కోట్ల విలువైన 27 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ట్రాలీ బ్యాగుల్లో ఉంచి తరలిస్తుండగా పట్టుకున్నారు. నలుగురు విదేశాల నుంచి వచ్చిన నలుగురితో పాటు గంజాయిని తీసుకు వెళ్లేందుకు వచ్చిన మరో ముగ్గురిని డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బంతిపూల వనంలో గంజాయి మొక్కలు

### దేవాలయ ప్రాంగణలంలో పెంచుతున్న పూజారి

**సంగారెడ్డి, జనవరి 31 :** ఆయన ఒక పూజారి. అయంతేనేం...ఏకంగా బంతిపూల వనంలో గంజాయి మొక్కలు పెంచాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ బంతిపూల వనంపై రైడ్ చేసి పట్టుకున్నారు. బంతి మొక్కల నడుమ ఉన్న గంజాయి మొక్కలను చూసి ఖంగుతిన్నారు. ఆ గంజాయి మొక్కలు అన్నింటినీ పీకి విలువ కట్టారు. వాటి విలువ సుమారుగా రూ. 70 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని పంచగం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని దేవాలయం ప్రాంగణంలోగల బంతిపూల మొక్కల్లో పూజారి ఈ గంజాయి మొక్కలను పెంచారు.

## బిల్‌గేట్స్‌కు సెక్స్ వ్యాధులు

- రష్యన్ అమ్మాయిలతో సంబంధాలు
- ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం వెల్లడి
- తీవ్రంగా ఖండించిన బిల్‌గేట్స్ బృందం



**న్యూయార్క్, జనవరి 31 :** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ కు సంబంధించి ఓ సంచలన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. రష్యన్ అమ్మాయిలతో బిల్ గేట్స్‌కు లైంగిక సంబంధాలు ఉన్నాయని, అందువల్లే ఆయన సుఖ వ్యాధుల బారిన పడ్డారనే ఆరోపణ బయటకు వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తోన్న ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం విచారణకు సంబంధించి 30 లక్షల పేజీలను అమెరికా న్యాయశాఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. 2013లో తనకు తాను రాసుకున్న ఈ-మెయిల్‌లో ఎప్‌స్టీన్ ఈ విషయాన్ని ప్రస్తావించినట్టు సమాచారం. రష్యా అమ్మాయిలతో గేట్స్ శృంగార సంబంధాలు సాగించారని, ఫలితంగా ఆయన లైంగిక వ్యాధుల బారిన పడ్డారని ఎప్‌స్టీన్ పేర్కొన్నారు. ఆ విషయం బయట పడకుండా ఉండడం కోసం తన భార్య మిలిందాకు గేట్స్ రహస్యంగా యాంటీబయాటిక్స్ ఇవ్వాలనుకున్నారని, తనను ఆ మాత్రలు అడిగారని ఎప్‌స్టీన్ తెలిపారు. ఆ తర్వాత తనతో స్నేహాన్ని గేట్స్ తెంచుకున్నారని కూడా అదే మెయిల్‌లో ఎప్‌స్టీన్ పేర్కొన్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లోని ఆరోపణలను గేట్స్ బృందం తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా అసంబద్ధమైనవని, తనతో స్నేహం కొనసాగించక పోవడం వల్లే ఎప్‌స్టీన్ నిరాధార ఆరోపణలు చేశారని పేర్కొంది. అంతేకాదు, టెస్లా అధినేత ఎలన్ మస్క్‌కు సంబంధించిన అంశాలు కూడా ఎప్‌స్టీన్ ÷ల్స్‌లో ఉన్నాయి. వర్జిన్ దీవులలోని తన ఐల్యాండ్‌ను సందర్శించాలని తాను మస్క్‌ను ఆహ్వానించానని, అయితే తన ఆహ్వానాన్ని మస్క్ పలుసార్లు తిరస్కరించారని కూడా ఎప్‌స్టీన్ పేర్కొన్నారు.

## మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

- శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక
- కార్యక్రమానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



**ముంబై, జనవరి 31 :** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్‌సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు. విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజ్యాంగం ప్రకారం శాసన సభ లేదా శాసన మండలికి ఎన్నిక కాని వ్యక్తి కూడా మంత్రి పదవి చేపట్టవచ్చు. అయితే ఆ వ్యక్తి ఆరు నెలల్లోగా శాసనసభ సభలేదా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వాలి. దీనికి ముందు, శనివారం ఉదయం ఎన్‌సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో జరిగిన సమావేశంలో సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్‌సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బల్ బలపచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. సునేత్ర పవార్ డిప్యూటీ సీఎం పదవితో చేపట్టంతో అజిత్ పవార్ చేపట్టిన శాఖలను కూడా ఆమెకు అప్పగించనున్నారని తెలుస్తోంది. అయితే అజిత్ పవార్ చేతిలోని ఆర్థిక శాఖను మాత్రం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన వద్దే ఉంచుకోనున్నారని, దీనికి బదులుగా మరో శాఖను ఆమెకు అప్పగిస్తారని తెలుస్తోంది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సునేత్ర పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, దివంగత అజిత్‌దాదా పవార్ కలలను సాకారం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తారనే నమ్మకం తనుకుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## మేడారం జాతరలో పోలీసుల పనితీరు భేష్

- ఆధునిక టెక్నాలజీతో సమర్థంగా విధులు
- రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడి

**ములుగు, జనవరి 31 :** ఆదివాసీల సహకారంతో పోలీసులు జాతరలో ఉత్సాహంగా విధులు నిర్వహించారని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. వనదేవతలను దర్శించుకున్న డీజీపీ.. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించిన సీసీ ఫుటేజీల్లో జాతరలో భక్తుల రద్దీ, జాతరకు వచ్చే దారుల్లో ఉన్న ట్రాఫిక్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే జాతరలో పిల్లలు, వృద్ధులు తప్పిపోతే ఆచూకీ తెలుసుకోవడానికి గత జాతరల్లో జాప్యం జరిగేదని, కానీ ఈ జాతరలో కొత్తగా చైల్డ్ ట్రాక్ మేనేజ్‌మెంట్ సిస్టం అనే కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టి పిల్లలు, వృద్ధుల చేతులకు హ్యాండ్ బ్యాండ్ పెట్టడం ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను కనుక్కోవడం సులువ గా మారిందన్నారు తద్వారా బాధితులతో పాటు పోలీస్‌శాఖకు సంతృప్తిని కల్గించందన్నారు. పోలీస్‌శాఖలో విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ట్రైయినీ ఐపీఎస్, డీఎస్పీలు పని నేర్చుకునేందుకు జాతరలో విధులు కేటాయించామన్నారు. 1996లో తాను ట్రైనీ ఐపీఎస్‌గా ఉన్నప్పుడు మేడారం వచ్చానని, అప్పటికీ ఇప్పటికీ జాతరలో చాలా మార్పులు వచ్చా యన్నారు. జాతరకు వచ్చే అన్ని మార్గాల్లో రోడ్లను వెడల్పు చేసి, ట్రాఫిక్ జామ్ అయితే పక్క నుంచి పోయేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ జామ్‌కు అస్కారం లేకుండా పోయిందన్నారు. డ్రోన్ లను ఏర్పాటు చేయడం ద్వారా జాతరలో ప్రతీ మూలకు జరుగుతున్న కార్యకలాపాల ను పరిశీలిం చేందుకు అనువుగా మారిందన్నారు. డీజీపీ వెంట మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్, రామగుండం పోలీస్ కమిషనర్లు సన్‌ప్రీత్ సింగ్, అంబర్ కిషోర్ ఝా తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై పెట్రోల్ పోసి దారుణ హత్య..

### చికిత్స పొందుతూ చిన్నారి మృతి



**నల్గొండ :** నల్గొండ జిల్లాలో ఘోరం జరిగింది. నాంపల్లి మండలం కేతపల్లిలో మహిళ దారుణ హత్యకు గురైంది. గ్రామానికి చెందిన కుందేళ్ల నగేశ్ భార్య మమత (25)తో.. అదే గ్రామానికి చెందిన వంపు సుజాత గొడవపడింది. వాగ్వాదం పెరిగి మమతపై పెట్రోల్ పోసి నిప్పంటించింది. ఆ సమయంలో బాధితురాలు తన ఐదు నెలల కుమారుడిని ఎత్తుకొని ఉంది. ఈ ఘటనలో మమత అక్కడికక్కడే మృతి చెందగా.. చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే బాబును నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం నీలోఫర్ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ చిన్నారి కూడా ప్రాణాలు కోల్పోయాడు. మమత భర్తతో సుజాతకు వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. నగేశ్‌ను అదుపులోకి తీసుకున్నామని.. నిందితురాలు సుజాత పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



## ట్యాపింగ్ చేయమని ఏ సిఎం చెప్పరు

- ఫోన్ ట్యాపింగ్ పేరుతో రేవంత్ వేధింపులు
- బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**సిద్దిపేట, జనవరి 31 :** రాజకీయ నేతలకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫోన్ నెంబర్లు ఇచ్చి ట్యాప్ చేయమని ఏ ముఖ్యమంత్రి కూడా చెప్పరని అన్నారు. రేవంత్ రెడ్డి అసలు సమస్యలను పక్కదారి పట్టించడం కోసం ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. సిద్ధిపేట పట్టణంలోని రంగదాంపల్లి అమర వీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ పేరుతో రెండేళ్ల నుంచి బీఆర్ఎస్‌పై వేధింపులు కొనసాగుతున్నాయి. తెలంగాణలో సమస్యలను పక్క దారి పట్టించి.. అలీబాబా 40దొంగలు తరహాలో కాంగ్రెస్ నాయకులు అనేక కుంభకోణాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకుల గొంతు నొక్కడం కోసం సిట్ పేరిట కుట్రలు కొనసాగుతున్నారు. రాజకీయ నాయకులకు ట్యాపింగ్‌తో ఎలాంటి సంబంధం ఉండదు. 1875లోనే ట్యాపింగ్‌పై చట్టం వచ్చింది.ఏ ముఖ్యమంత్రి కూడా ట్యాపింగ్ చేయమని ఎవరికి చెప్పరు. ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసం సిట్ వేశారు. విచారణ జరుగుతున్న క్రమంలో వ్యక్తిగత హననం చేసేలా మీడియాకి లీకులు ఇస్తున్నారు. కాంగ్రెస్ కుట్రల నుండి కేసీఆర్ తెలంగాణ తేవడమే నేరమా?. రేవంత్ రెడ్డి కక్షతోనే కేసీఆర్‌కి నోటీసులు ఇస్తూ వేధిస్తున్నారు. రాష్ట్ర మంత్రులు సమ్మక్క సారలమ్మ జాతరకి రమ్మని ఎర్రవెల్లికి వెళ్ళి ఆహ్వానిస్తారు. కానీ, పోలీస్ అధికారులు నంది నగర్ ఇంటి వెళ్లి నోటీసులు ఇస్తారు. ఇది దుర్మార్గమైన చర్య. ప్రతీకార వాంఛతో రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఎలక్షన్ అఫిడవిట్‌లో హరీష్ రావు అడ్రస్ సిద్దిపేటలో ఉంటే హైదరాబాద్ ఇంటి అడ్రస్‌కి నోటీస్ ఇచ్చారు. కేసీఆర్ కి మాత్రం హైదరాబాద్‌లో నోటీస్ ఇచ్చారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు శిక్ష వేయడం ఖాయం అని ఘాటు విమర్శలు చేశారు.

# బడ్జెట్ అంటేనే.. పన్నులు, రాయితీలు.. కోతలు..!




**బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పలు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది. యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది.**

రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు.

ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్దంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది.బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 72.2 శాతానికి సమానం.

ఇందులో రూ.19.39 లక్షల కోట్లు పన్నుల రూపేణ, రూ.5.39 లక్షల కోట్లు పన్నేతర ఆదాయంగా లభించింది. రుణ రహిత పెట్టుబడి సాధనాల్లో రూ.46,047 కోట్లు సమకూరాయి. ఏప్రిల్- డిసెంబరు నెలల్లో పన్ను ఆదాయంలో వాటా రూపేణ రాష్ట్రాలకు రూ.10.38 లక్షల కోట్లు బదిలీ చేశారు. 2024-25 ఇదే కాలంలో బదిలీ చేసిన మొత్తం కంటే ఇది రూ.1.37 లక్షల కోట్లు అధికం. ఏప్రిల్-డిసెంబరులో మొత్తం ప్రభుత్వ వ్యయాలు రూ.33.8 లక్షల కోట్లకు చేరాయి. బ్జడెట్ అంచనాల్లో ఇవి 66.7 శాతానికి సమానం. ఇందులో రూ.25.93 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా.. రూ.7.87 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయాలు. రెవెన్యూ వ్యయాల్లో రూ.9.11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు, రూ.3.17 లక్షల కోట్లు ప్రధాన రాయితీలకు వెచ్చించారు. ఇంతగా లోటు ఉన్నప్పటికీ ఆదాయం బాగానే ఉంటోంది. అంటే వృధా ఖర్చుల కారణంగా ద్రవ్యలోటు పెరుగుతోంది. దీనికి నిర్మలమ్మ సమాధానం బడ్జెట్‌లో లభిస్తుందా లేదా అన్నది చూడాలి. వృధాఖర్చుల, అనవసర పథకాలు వంటివన్నీ పక్కన పెడితే తప్ప దేశం గట్టెక్కదు.

# సిట్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా? లేదా?

- బీఆర్ఎస్ నేతలు, న్యాయనిపుణలతో కేసీఆర్ సమాలోచనలు
- సిట్ విచారణకు హాజరుపై తొలగని ప్రతిష్టంభన



**గజ్వేల్, జనవరి 31 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. నేతలు, న్యాయవాదులతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు శుక్రవారం నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. ఆదివారం నాటి సిట్ విచారణ అంశంపై చర్చిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో తాను ఉంటున్న ఇంటికే వచ్చి విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తోసిపుచ్చిన విషయం తెలిసిందే. అక్కడకు రాలేమని చెబుతూ హైదరాబాద్‌లోనే విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణకు అందుబాటులో ఉండాలని పేర్కొంది. దీంతో ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద హడావుడి నెలకొంది. సిట్ నోటీసులపై మాజీ సీఎం కేసీఆర్ సమాలోచనలు జరుపుతున్నారు. నందినగర్ నివాసంలో సిట్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేదా అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో తనని విచారించ వచ్చన్న విజ్ఞప్తిని తిరస్కరించి నందినగర్ కే రావాలని సిట్ అధికారులు అంటున్నారు. సిట్ నోటీసులపై న్యాయ నిపుణుల సలహా తీసుకున్న అనంతరం కేసీఆర్ తీసుకుబోయే నిర్ణయంపై ఉత్కంఠ చెలరేగుతుంది. అయితే ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలతో గులబీ బాస్ కేసీఆర్ సమావేశం అయ్యారు. ఫామ్ హౌస్ లోనే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు ఉన్నారు. నేడు మరోసారి బిఆర్ఎస్ కీలక నేతల తో కెసిఆర్ సమావేశం సమావేశం అయ్యారు. మరోవైపు ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ పార్టీలో చేరికల ప్రోగ్రాం కొనసాగుతుంది. కేటీఆర్ సమక్షంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పార్టీ కండువా కప్పుకోనున్నారు.



## కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం

### ఏటీఎం వద్ద ఆరు లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు

**హైదరాబాద్, జనవరి 31 :** కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఉదయం ఈ ఘటన జరిగింది. తుపాకీతో కాల్పులు జరిపిన దుండగులు రూ.6 లక్షలు ఎత్తుకెళ్లారు. ఉదయం 7 గంటలకు ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు రిషద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిని దుండగులు వెంబడించి.. కాల్పులు జరిపారు. రూ.6లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఘటనలో రిషద్ కాలికి తూటా గాయమైంది. అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. ఘటనాస్థలిలో సీసీటీవీ ఫుటేజీని సుల్తాన్ బజార్ పోలీసులు పరిశీలిస్తున్నారు. బైకుపై వచ్చిన ఇద్దరు దుండుగులు కాల్పులు జరిపి డబ్బు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు రిషద్‌ను నాంపల్లిలోని వస్త్ర వ్యాపారిగా గుర్తించారు. ఘటనాస్థలిని డీసీపీ శిల్పవల్లి పరిశీలించారు. క్లూస్ టీమ్స్ ఇప్పటికే ప్రాథమిక వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఉదయం 6:30 నుంచి 7 గంటల మధ్య ఘటన జరిగినట్లు మాకు సమాచారం అందింది. కాల్పులు జరిగిన వెంటనే అలర్ట్ అయ్యాం. నిందితుల కోసం ఐదు బృందాలు గాలిస్తున్నాయి. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇలా జరగడం దురదృష్టకరం. నిందితులు తప్పించుకోలేరని అన్నారు.

## రైలుకింద పడి తల్లీ ఇద్దరు పిల్లలు ఆత్మహత్య

### చర్లపల్లి వద్ద విషాద ఘటన





**హైదరాబాద్, జనవరి 31 :** నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. రైలుకింద పడి ఓ కుటుంబం బలవన్మరణానికి పాల్పడింది. శనివారం తెల్లవా రుజామున చర్లపల్లి - ఘట్కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగింది. ఎంఎంటీఎస్ డౌన్‌లైన్‌లో తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్టుగా రైల్వే పోలీసులు గుర్తించారు. మృతులు బోడుప్పల్ హరితహారం కాలనీకి చెందిన పిన్నింటి విజయశాంతి రెడ్డి, విశాల్ రెడ్డి, చైతన్య రెడ్డిగా తెలుస్తోంది. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందిన వెంటనే రైల్వే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలిం చారు. మృతుల వద్ద రైల్వే టికెట్లు, విలువైన వస్తువులు లేవని జీఆర్‌పీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? ఆర్థికపరమైన ఇబ్బందులేమైనా ఉన్నాయా? ఇంకా ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కుటుంబం ఆత్మహత్యతో బోడుప్పల్ హరితహారం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

### ఒకే ప్రధాని దగ్గర ఆర్థిక మంత్రిగా రికార్డు

**న్యూఢిల్లీ, జనవరి 31 :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఆదివారం కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదితో ఆమె వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా మహిళా ఆర్థికమంత్రిగా రికార్డు సాధించనున్నారు. ఇది భారతదేశ పార్లమెంటరీ, ఆర్థిక చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి. గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధిక బడ్జెట్లను(10) ప్రవేశపెట్టిన రికార్డును కలిగి ఉన్నారు. అయితే ఆయన వరుసగా కాకుండా.. వేరు వేరు ప్రధానుల హయాంలో ప్రవేశపెట్టారు. అయితే నిర్మలమ్మ బడ్జెట్‌లో మెరుపులు ఉంటాయా...కొరడా దెబ్బలు తప్పవా అన్న దాని కోసం దేశం ఎదురు చూస్తోంది. ప్రపంచ ఆర్థిక మందగమనం నేపథ్యంలో బడ్జెట్‌పై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. 1959-64లో ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ మొత్తం 6 బడ్జెట్‌లను, 1967-69 మధ్య 4 బడ్జెట్‌లను సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి.చిదంబరం తొమ్మిది, ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్‌లను సమర్పించారు. వీరిద్దరూ వేరు వేరు ప్రధానుల హయాంలలో ఈ బడ్జెట్‌లను ప్రవేశ పెట్టారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా 9బడ్జెట్ లను ప్రవేశపెట్టి.. ఒకే ప్రధాని హయాంలో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా సీతారామన్ చరిత్ర సృష్టించనున్నారు. 2020 ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రజెంటేషన్ 2 గంటల 42 నిమిషాల పాటు చేసి అత్యంత పొడవైన బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డును నెలకొల్పారు. ఆ సమయంలో ఇంకా రెండు పేజీలు మిగిలి ఉండగానే తన ప్రసంగాన్ని ముగించారు. 1977లో హిరుభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన తాత్కాలిక బ్జడెట్ ప్రసంగం ఇప్పటివరకు అతి చిన్నదిగా ఉంది. ఇందులో 800 పదాలు మాత్రమే ఉంటాయి.

## దేవదేవుడికి అపచారం చేసి అబద్ధాలా

- కల్తీ జరగలేదని ఇంకా దబాయింపులా
- వైసీపీ మూల్యం చెల్లించుకోక తప్పదు
- సంబరాలు చేసుకోవడంపై మండిపడ్డ మంత్రి కేశవ్



**అమరావతి, జనవరి 31 :** కోట్లాదిమంది హిందువుల నమ్మకాన్ని దెబ్బతీసి, కల్తీ నెయ్యితో లడ్డూలను తయారు చేయించి అక్రమాలకు పాల్పడ్డ వైకాపాను దేవుడు కూడా క్షమించడని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దేవుడి మీద వారికి విశ్వాసం లేకపోవచ్చుగానీ, భక్తులుగా మాకు విశ్వాసం ఉందని అన్నారు. టీటీడీ లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీకి ఎలాంటి క్లీన్ చిట్ రాలేదని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వైసీపీ తమకు క్లీన్ చిట్ వచ్చినట్లు చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, దేవదేవుడి విషయంలో పాపం చేసి సంబరాలు చేసుకోవడానికి ఆ పార్టీ నేతలకు సిగ్గుండాలని విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం స్వామివారి లడ్డూ పవిత్రతను కాపాడేందుకు అనేక పకడ్బందీ నిబంధనలు పెట్టిందని.. కానీ, వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నిబంధనలను సడలించి కల్తీకి బీజం వేసిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే 2022లో సీఎఫ్‌టీఆర్‌ఐ నెయ్యి పేరిట సరఫరా అయిన పదార్థాల్లో జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారించిందని.. ఆ నివేదికను నాటి వైసీపీ ప్రభుత్వం తొక్కిపెట్టడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రి విమర్శించారు. దేవుడి ప్రసాదానికి ముడిసరకు పంపిణీని ఆర్థిక అంశంగా మాత్రమే గత పాలకులు చూశారన్నారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు హవాలా మార్గంలో వచ్చిన డబ్బు ఎవరెవరికి వెళ్లిందో తేలాల్సి ఉందన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ల్యాబ్ అయిన ఎన్‌డీడీబీ నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారణ చేసిన అంశాన్నే సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారని.. ఇదే విషయం సిట్ అనుబంధ ఛార్జ్ షీట్ 35వ పేజీలో స్పష్టంగా ఉందని మంత్రి వివరించారు. వైసీపీ చెబుతున్నట్లుగా క్లీన్ చిట్ ఎక్కడ వచ్చిందో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు. చేసిన తప్పుకు క్షమాపణలు కోరాల్సింది పోయి, తప్పే జరగనట్లు ప్రజలను మోసం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. చేసిన పాపానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేస్తారా అంటూ ÷ర్ అయ్యారు. జరుగుతున్న విపరీత ప్రచారాలు చూసి తట్టుకోలేకే వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నామే తప్ప.. తిరుమల శ్రీవారి విషయంలో రాజకీయం చేసే ఉద్దేశం తమకు లేదని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. క్లీన్‌చీట్ అంటూ ఆ పార్టీ చేసుకునేది అసత్య ప్రచారమని మండిపడ్డారు. లడ్డూ పవిత్రతను కాపాడేందుకు తెదేపా ప్రభుత్వం అనేక నిబంధనలు ప్రవేశపెట్టింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక నిబంధనలు సడలించి కల్తీకి బీజం వేసింది. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు అంత తేలిగ్గా వదలిపెట్టరు. ఈ వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే. సీఎం కుప్పం పర్యటన అనంతరం కఠిన చర్యలు తీసుకుంటారు. తిరుమలలో ప్రక్షాళన కొనసాగాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా చాలా అంశాలు బయటకు రావాల్సి ఉంది. నెయ్యి కల్తీ జరిగిందని 2022లోనే తేల్చారు. ఆ నివేదికను తొక్కిపెట్టి అప్పటి వైకాపా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకు చర్యలు తీసుకోలేదో ఆ పార్టీ సమాధానం చెప్పాలి. దేవదేవుడి పట్ల వారికి నమ్మకం లేదనుకోవాలా? అని మంత్రి పయ్యావుల అన్నారు.



## శ్మశానవాటిక దారి మూసివేత నడిరోడ్డుపై అంత్యక్రియలు

**బిహార్ :** బిహార్‌లోని వైశాలి జిల్లాలో ఓ వృద్ధురాలి మృతదేహానికి నడిరోడ్డుపై అంత్యక్రియలు చేశారు. గోరౌల్ ఠాణా పరిధిలోని సోంధో వసుదేవ్ గ్రామానికి చెందిన ఝూన్సీదేవి (91) చనిపోయారు. గ్రామస్థులు ఆమె మృతదేహాన్ని తీసుకువెళుతుండగా శ్మశానవాటికకు వెళ్లే దారిలో ఉన్న పొలాల యజమానులు అడ్డుకున్నారు. శ్మశానవాటికకు ఉన్నది అదొక్కటే దారి కాగా, ఆక్రమణలతో మూసివేశారు. దీంతో గ్రామస్థులు శివాలయం ముందున్న రోడ్డుపైనే చితిని పేర్చి, అక్కడే అంత్యక్రియలు పూర్తిచేసి తమ నిరసన తెలిపారు. ఇలాంటి ఘటనలు గతంలోనూ పలుమార్లు జరిగాయని, భూముల యజమానులు పదే పదే అడ్డుకుంటున్నారని గ్రామస్థులు తెలిపారు. శ్మశానవాటిక భూమి ప్రభుత్వ ఆస్తి అని, దారిని అడ్డుకునేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బీడీవో పంకజ్‌కుమార్ నిగమ్ స్పష్టం చేశారు.



## తెల్లాపూర్‌లో గద్దర్ జయంతి వేడుకలు

### పాల్గొన్న రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల గద్దర్

**పటాన్‌చెరువు, రాజముద్ర న్యూస్ :** బుల్లెట్‌ను నమ్ముకొని ప్రజా జీవితంలోకి వెలుగులు తీసుకురావచ్చు అని నమ్మి వచ్చిన గద్దర్, బుల్లెట్ కాదు బ్యాలెట్ తోనే సాధ్యమవుతుందని భారత రాజ్యాంగాన్ని చేత భూని ప్రజల్లోకి వచ్చిన గద్దర్ అడుగుజాడల్లో నడుస్తూ పేద ప్రజలకు దగ్గర అయ్యేందుకు రాజకీయాలకు వచ్చానని ఈ సందర్భంగా వెన్నెల గద్దర్ అన్నారు. శనివారం రోజు గద్దర్ జయంతి సందర్భంగా, పఠాన్ చెరువు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్ జిహెచ్ఎంసి 263 డివిజన్ ఇందిరానగర్ సర్కిల్ వద్ద గల గద్దర్ విగ్రహం వద్ద గద్దర్ గళం ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి వెన్నెల గద్దర్ తో పాటు సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, అంబేద్కరిస్టు జె బి రాజు, ఎంబీసీ చైర్మన్ జరిపేటి జైపాల్, గజ్జల స్వామి, ఆస్క్ చైర్మన్ సత్తయ్య, పసునూరి రవీందర్, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, ప్రధాన కార్యదర్శి ఉప్పరపల్లి సుధాకర్, 263 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లెలిజాల రవీందర్, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ లు పాల్గొని గద్దర్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు.



## పైనంపల్లిలో భక్తిశ్రద్ధలతో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ 'తిరుముడి'

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య స్వామి తిరుముడి వేడుకలు కన్నులపండువగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి తహసీల్దార్ (ఎంఆర్ఓ) వెంకటేశ్వర్లు, ఎంఈఓ చలపతిరావు, ఆర్ఐ మధు హాజరయ్యారు. వారితో పాటు స్థానిక ఉపాధ్యాయులు బెల్లంకొండ చంద్రిక, కొత్త లత తదితరులు పాల్గొని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క తిరుముడి కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కడుపు నొప్పితో విద్యార్థిని మృతి



**బీర్కూర్, రాజముద్ర న్యూస్ :** కడుపు నొప్పితో విద్యార్థి మృతి చెందిన సంఘటన బీర్కూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే బీర్కూర్ మండల కేంద్రంలో గల గడి కింద ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న శివశ్రీ కి శుక్రవారం కడుపునొప్పి రావడంతో ఉపాధ్యాయులు ఇంటికి పంపించారు. విద్యార్థిని ఇంటికి వెళ్లేసరికి ఇంట్లో తల్లిదండ్రులు ఎవరు లేరు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వాంతులు, విరోచనాలు చేసుకుంది. తల్లిదండ్రులు ఇంటికి వచ్చాక కడుపునొప్పి తగ్గిపోతుందని సర్ది చెప్పారు. తండ్రి శివశ్రీని ఆసుపత్రికి తీసుకు వెళ్లకుండా ఓ స్వీట్ హోమ్ కు తీసుకువెళ్లి స్వీట్లు, కూల్ డ్రింక్స్ తాగిపించారు. శనివారం తెల్లవారుజామున శివశ్రీకి కడుపునొప్పి ఎక్కువ కావడంతో ఆస్పత్రికి తీసుకుపోయేలోపు మరణించినట్లు వైద్యులు తెలిపారు. విద్యార్థి కుటుంబ సభ్యులకు ఎస్సై మహేందర్ ఐదువేల రూపాయలు, సర్పంచ్ అరిగే ధర్మతేజ 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు.




## ఘనంగా రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** శేరిలింగంపల్లి లోని రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శ్వేతా గార్డెన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుల్మోహన్ పార్క్, ఓల్డ్ ఎంఐజి రెండు బ్రాంచీల విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావుస్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు తమ ఆటపాటలతో ఎంతగానో అలరించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులను రావుస్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ప్రభాకర్ రావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.. విద్యతో పాటు, నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న విద్యా విధానాలు విద్యార్థుల మనస్తత్వాలను జాగృతి పరిచే దిశగా భోదనాలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు భారంగా కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత స్థానం చేరుకోవచ్చుని,ఈ క్రమంలో చదువు, ఆటలు, సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టిన పాఠశాల యాజమాన్యం, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ప్రత్యర్థులవి సొల్లు కబుర్లు..
# మావి చేతల పనులు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పై ఘాటు విమర్శలు



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** ఎన్నికలు రాగానే ప్రత్యర్థులు మీ ముందుకు వచ్చి సొల్లు కబుర్లు,మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారని,పదేళ్లు అధికారంలో ఉండి పేదవాడికి ఒక ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 3,4,5,6,25వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచార సభల్లో మంత్రి పొంగులేటి పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని,ఆనాటి పాలకులు తమ అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప,సామాన్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారన్నారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుమ్మరించి,కేవలం కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కళ్లముందే కూలిపోతోందని, ఇది వారి అవినీతికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. రెండు సార్లు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన చరిత్ర వారిదని ఎద్దేవా చేశారు.

### చేతల ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం

తాము అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి,అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలంతో పాటు రూ. 5 లక్షల సాయం, ఉచిత బస్సు ప్రయాణం, రూ 500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నామని,ఇవే తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు.

### ఏదులాపురానికి కొత్త హంగులు

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి పొంగులేటి పునరుద్ఘాటించారు. వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రక్షణ గోడను పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తా మన్నారు. ఎఫ్ సిఐ గోడౌన్ తరలింపుతో పాటు ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. విపక్షాల సొల్లు కబుర్లను నమ్మకుండా, అభివృద్ధిని కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## యాప్ బుకింగ్ ద్వారా యూరియా కొనుగోలు సులభతరం : డిఏఓ



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** ఎరువుల బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్న యూరియా సరఫరాను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య శనివారం పరిశీలించారు. కూసుమంచి మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్,జక్కేపల్లి సొసైటీలలో యూరియా పంపిణీ విధానాన్ని ఆయన పరిశీలించి రైతులకు యాప్ వినియోగించుకునే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకొని కొనుగోలు చేసిన రైతులతో ఆయన చర్చించి వారి అనుభవాలను తెలుసుకున్నారు. అనంతరం కూసుమంచి గ్రామంలోని చెన్ను రవి యాదవ్ అనే యువరైతు తనకు గల 12 ఎకరాలలో వరి సాగు చేశానని,యాప్ ద్వారా బుకింగ్ చేసిన వెంటనే యూరియా కొనుగోలు చేశానని తెలిపారు. యాప్ వాడకం చాలా సులభతరంగా సౌకర్యవంతంగా ఉందని, గతంలో యూరియా కొనుగోలు కోసం పడ్డ ఇబ్బందులు ఏమి లేవని,ఇంటి వద్దనే ఉండి బుక్ చేసుకున్నానని వెల్లడించారు. వ్యవసాయ శాఖ వారు యాప్ ద్వారా బుక్ చేసుకోవడంలో అవగాహన కల్పించారని రవి యాదవ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక రైతులు సాగు చేస్తున్న వరి పొలాలను సందర్శించి,చీడపీడలపై అవగాహన కల్పించారు,వరిలో అక్కడక్కడ జింకులోపం గమనించడం జరిగిందని నివారణకు జింకు సల్ఫేట్ లీటర్ నీటిలో రెండు గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ప్రస్తుత వాతావరణంలో అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి,వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్‌ను స్మరించుకుంటూ ఘన నివాళులు



**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** గద్దర్ జయంతి సందర్భంగా శనివారం తెల్లాపూర్‌లో కొల్లూరు భారత్ నిర్వహించిన కార్యక్రమంలో నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్, ఎంబీసీ చైర్మన్ జెరిపటి జైపాల్, సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెలక్క, బీసీ ఐక్య వేదిక బేరి రామచందర్ యాదవ్, రాజు నాయక్, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాగాయకుడు, విప్లవకవి లిగద్దర్ విప్లవ గీతాలు, దళిత--బహుజన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన నిరంతర పోరాటాన్ని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. గద్దర్ తన జీవితాన్ని సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల విముక్తి కే అంకితం చేశారని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొల్లూరు భరత్ నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ. రాజు, గడ్డం శ్రీకాంత్, ఎం.రాజు, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, వేణు, అరవింద్, విష్ణు, పవన్, రాకేశ్, నందు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెల్లాపూర్ ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై గద్దర్ కి తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి
# దేవాలయ 2వ వార్షికోత్సవం



**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గుల్మోహన్ పార్క్ నేతాజీ నగర్ లో శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం రెండవ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. శనివారం ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో ఆలయ రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలనీ లో తెల్లవారుజామున బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ శివ నాగేంద్ర స్వామి దేవాలయంలో అర్చనలు నిర్వహించిన అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం విగ్నేశ్వర పూజలతో ప్రారంభమై హనుమాన్ విగ్రహానికి అభిషేకం నిర్వహించిన వేద బ్రాహ్మణులు హోమం నిర్వహించారు. కాలనీవాసులు పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులు వేలాదిమంది హాజరై ప్రత్యేక పూజలు తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్, ఉరిటి వెంకటరావు, రాగం మల్లికార్జున్ యాదవ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, సురేందర్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆశనోళ్ళ వెంకటేష్ గౌడ్, కోశాధికారి రామేశ్వరం రెడ్డి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ఏ. మల్లేష్ ముదిరాజ్, ఎం. సంతోష్ కురుమ, ఆర్ రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శిలు ఎం మహేష్ కురుమ, బుచ్చన్న, ఉప్పరి దయాసాగర్, కార్యనిర్వాహక కార్యదర్శిలు లావా చారి, యాదగిరి సాగర్, ఎం శ్రీను కురుమ, సాంబరాజు, కార్యవర్గ సభ్యులు పి. నర్సిరెడ్డి, సోమేశ్ రెడ్డి, డి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గర్భకోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### పశువైద్యాధికారి షేక్ జానీ

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** పశువుల్లో సంభవించే గర్భకోశ వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ షేక్ జానీ అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని మేడిదపల్లి గ్రామంలో గోపాలమిత్ర ఆధ్వర్యంలో శనివారం ఎదకు రాని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతానోత్పత్తకి ఉపయోగపడని పాడి పశువు లను పశువైద్యుల సూచనలతో వైద్యం చేయించి సంతానానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం చూడి పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేశారు. పాలిచ్చే గేదలకు మినరల్ మిక్సర్ పాకెట్స్ పంపిణీ చేసి,చిన్న దూడలకు నట్టల మందు తాపించారు. ఈ శిబిరంలో బీరోలు డాక్టర్ డి.భవిత,గోపాలమిత్ర సూపర్వైజర్ వి.నాగేశ్వరావు,గ్రామ సర్పంచ్ మోర అనిల్ రెడ్డి,ఉప సర్పంచ్ గోల్కొండ రమేష్,గోపాల మిత్ర బిల్డింగ్ స్థల దాత ఇందుర్తి అప్పిరెడ్డి,గోపాల మిత్రలు నారాయణ,మదార్,నాగేందర్,శ్రీను,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పిటిసి

**రామారెడ్డి రాజముద్ర న్యూస్ :** మండలంలోని అన్నారం గ్రామం లో గత 3రోజుల క్రితం జలగడుగుల దేవరాజ్ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త వాళ్ళ అమ్మ చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి నారెడ్డి మెహన్ రెడ్డి పరామర్శించడం జరిగింది. ఆయన వెంట గ్రామ సర్పంచ్ లత శ్రీనివాస్. ఉప సర్పంచ్ దయానంద్. గొడుగు మర్రి సర్పంచ్ రవీంద్రనాయక్, ఉప సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు రాగోతం రెడ్డి. ఎల్లం. కూడలి స్వామి. మండ్ల బాలనర్స్. తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం

**ఆత్మకూర్( ఎం) రాజముద్ర న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం). గ్రమానికి చెందిన యాస లక్ష్మమ్మ (70) గత 10రోజుల క్రితం మృతి చెందారు. దశదినకర్మ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్.పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అంద చేశారు ఈ కార్యక్రమంలో ,జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, కోరే వెంకన్న బిజెపి జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, సిపిఐ నాయకులు మజ్జిగ నర్సయ్య వార్డు సభ్యులు లోడి సోములు, గట్టు విశాల్, మండల నాయకులు నాతి రాజు గౌడ్, కొండపల్లి అబ్బ సాయిలు,ఎండీ అజీమ్, నాతి స్వామి, లోడి మధు, బూడిద వెంకన్న, గట్టు శంకర్, లోడి పరుశరామ్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## పౌరహక్కుల దినోత్సవం

**రామారెడ్డి జనవరి 31 రాజా ముద్ర న్యూస్ :** రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ బాదం రవికాంత్, స్థానిక ఎస్ఐ పి. రాజశేఖర్, జిపిఓ పోసానిపేట్, సర్పంచ్ సుద్దాల లింగం, ఉపసర్పంచ్ గంద్ర, అంజయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి దామోదర రాజనర్సింహాని కలిసిన సర్పంచ్ బీరప్ప

**ఆత్మకూర్ (ఎం), రాజముద్ర న్యూస్ :** తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాని హైదరాబాద్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పలపహాడ్ గ్రామ సర్పంచ్ చిన్నం బీరప్ప గ్రామంలో ఉన్న పలు సమస్యల గురించి వారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వారిని కోరారు.

# భారత్ - ఈయూ ఎఫ్‌టీఏ..

# మన భవితకు దిక్సూచి

## కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక దౌత్యంలో భారత్ - ఐరోపా యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఓ చరిత్రాత్మక మైలురాయి. ఇది లక్షలాది ఉద్యోగాలను సృష్టిస్తుంది. భారతీయ యువతకు, రైతులకు అపారమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాలుగో వంతయిన దాదాపు 200 కోట్ల మంది ప్రజలకు సంపదను చేకూరుస్తుంది.**

**ప్రపంచంలో రెండో, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య కుదిరిన ఈ ఒప్పందం.. చరిత్రలో అతిపెద్ద వాణిజ్య ఒప్పందాల్లో ఒకటి. నిజానికి ఇది కేవలం వాణిజ్య ఒప్పందం మాత్రమే కాదు.. కృత్రిమ మేధ, రక్షణ, సెమీకండక్టర్ల వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించే సమగ్ర భాగస్వామ్యమిది. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దేశంలోని ప్రతి ప్రాంతానికీ, ప్రతి పౌరుడికీ.. ముఖ్యంగా పేద వర్గాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది.**

ఈ ఒప్పందం నిబంధనల ఆధారిత వాణిజ్యాన్ని, ఆర్థిక విధానాల్లో స్థిరత్వాన్ని అందిస్తుంది. దీంతో దేశీయ, విదేశీ పెట్టుబడులకు మరింత ఆకర్షణీయ స్థానంగా భారత్ నిలుస్తుంది. ఇది చిన్న వ్యాపార సంస్థలు, అంకుర సంస్థలు, కార్మికులకు అపారమైన అవకాశాలను అందిస్తుంది. 'ఇది అన్ని ఒప్పందాలకూ తల్లి' వంటిదంటూ.. ప్రపంచవ్యాప్తంగా ప్రధానమంత్రి మోదీ ప్రకటనకు ప్రశంసలు లభించాయి. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్న ఈ సమయంలో ఈ ఒప్పందం స్థిరత్వాన్ని మరింత బలోపేతం చేస్తుంది. బహిరంగ మార్కెట్లు, పారదర్శక విధానాలు, సమ్మిళిత వృద్ధికి కట్టుబడిన విశ్వసనీయ భాగస్వాములుగా.. భారత్, ఐరోపా యూనియన్‌లను ఈ ఒప్పందం నిలుపుతుంది.

ఐరోపా యూనియన్‌కు భారత్ చేసే ఎగుమతుల్లో 99 శాతానికి పైగా వస్తువులకు.. వాణిజ్య విలువ పరంగా మునుపెన్నడూ లేని రీతిలో మార్కెట్లు అందుబాటులోకి వచ్చాయి. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి ఇది ఊతమిస్తుంది. ముఖ్యంగా కార్మికులు ఎక్కువగా ఉండే జౌళి, దుస్తులు, తోలు వస్తువులు, పాదరక్షలు, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు - ఆభరణాలు, హస్తకళా ఉత్పత్తులు, ఇంజినీరింగ్ వస్తువులు, ఆటోమొబైల్స్ వంటి రంగాలకు ఈ ఒప్పందం తిరుగులేని బలాన్నిస్తుంది. ఈ ఒప్పందం దాదాపు 33 బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఎగుమతులపై 10 శాతం వరకు సుంకాలను తొలగిస్తుంది. అలాగే వాణిజ్య కార్యకలాపాల్లో అన్ని దశల్లోనూ భారతీయ వ్యాపారాలను అంతర్జాతీయ స్థాయిలో అనుసంధానిస్తూ.. కార్మికులు, కళాకారులు, మహిళలు, యువత, ఎంఎస్ఎంఈలకు సాధికారతను చేకూరుస్తుంది. అంతర్జాతీయ వాణిజ్యంలో కీలక సరఫరాదారుగా భారత్ పాత్రను ఇది మరింత బలోపేతం చేస్తుంది.

దేశాల మధ్య వ్యాపారవేత్తలు, వృత్తి నిపుణుల రాకపోకలను ఈ ఒప్పందం సులభతరం చేస్తుంది. విద్య, సమాచార సాంకేతికత, ఆర్థిక సేవలు, కంప్యూటర్ రంగాల్లో కొత్త అవకాశాలను కల్పిస్తుంది. ఇది ఉన్నత స్థాయి ఉద్యోగావకాశాలను అందిస్తుంది. అలాగే ప్రతిభ, ఆవిష్కరణలు, సుస్థిర ఆర్థిక వృద్ధికి అంతర్జాతీయ కేంద్రంగా భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. పేదల జీవితాలను మెరుగుపరిచేందుకు మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విస్తృత వ్యూహంలో ఈ వాణిజ్య ఒప్పందాలు ఒక భాగం. ముందుగా విప్లవాత్మక సంస్కరణలు, వివేకవంతమైన ఆర్థిక నిర్వహణ ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమూ.. ఆపై అభివృద్ధి చెందిన, మనకు అనుకూలమైన ఆర్థిక వ్యవస్థలతో ఇరుపక్షాలకు లాభదాయకమైన ఒప్పందం లక్ష్యంగా చర్చలు చేయడం ఈ వ్యూహం ముఖ్య లక్షణం.

ఇతర దేశాలతో పోలిస్తే భారత్ ఆధిక్యం ఉన్న అంశాల్లో మార్కెట్లను అందుబాటులోకి తెస్తూ.. వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఈ విధానం వీలు కల్పిస్తుంది. వ్యవసాయం, పాడి పరిశ్రమ వంటి సున్నితమైన రంగాలను కాపాడుకుంటూ.. కార్మికులు ఎక్కువగా ఉండే రంగాలను అభివృద్ధి చేసుకునేందుకు ఇవి అత్యంత కీలకమైనవి.
అభివృద్ధి చెందిన దేశాలతో కుదుర్చుకునే వాణిజ్య ఒప్పందాలు భారతీయ పరిశ్రమల్లో ఆరోగ్యకరమైన పోటీని పెంపొందిస్తాయి. వినియోగదారులకు ప్రపంచ స్థాయి ఉత్పత్తులను అందుబాటులోకి తెస్తాయి. భారత విపణిని విచక్షణారహితంగా బహిరంగం చేసిన యూపీఏ మాదిరి కాకుండా.. సుంకాల తగ్గింపును దశలవారీగా చేపట్టేలా ఈ ఒప్పందాలపై మోదీ ప్రభుత్వం చర్చించింది. తగిన విధానపరమైన చేయూతనిస్తూ... పోటీతత్వాన్నీ, నాణ్యతనూ మెరుగుపరచుకునేందుకు పరిశ్రమలకు ఇది తగినంత సమయాన్నిస్తుంది. తక్కువ ధరల్లోనే అత్యుత్తమ ఉత్పత్తులను సరఫరా చేయడమన్నది ప్రధానమంత్రి వికసిత భారత్- 2047 లక్ష్యంలో ప్రధానమైన అంశం. "రండి, ఈ యేడు సర్వశక్తులూ ఒడ్డి నాణ్యతకే పెద్దపీట వేద్దాం. నాణ్యత, నాణ్యత.. నాణ్యత మాత్రమే!... ఇదే మనకు మంత్రప్రదం కావాలి. నిన్నటి కన్నా నేడు నాణ్యత మెరుగుపడాలి. మనం దేన్ని తయారు చేసినా, అందులో నాణ్యతను పెంచుదామని ప్రతినబూనుదాం" అంటూ ఈ నిబద్ధతనే ప్రధానమంత్రి గతవారం పునరుద్ఘాటించారు.

భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న ప్రధానమంత్రి మోదీ లక్ష్యానికి అనుగుణంగా ఈ భారత్ - ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రూపుదిద్దుకుంది. ఇది అంతర్జాతీయ వేదికపై భారత్‌ను ఒక క్రియాశీలక, విశ్వసనీయ, దూరదృష్టి కలిగిన భాగస్వామిగా నిలబెడుతుంది. అలాగే ఇరు ప్రాంతాల్లో సమ్మిళిత, దృఢమైన, భవిష్యత్ సన్నద్ధమైన వృద్ధికి పునాదులు వేస్తుంది. అభివృద్ధి చెందిన దేశాలతోనే మోదీ ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంది. జౌళి, పాదరక్షలు, రత్నాలు-ఆభరణాలు, హస్తకళల వంటి భారతదేశ ప్రధాన ఉపాధి కల్పన రంగాల్లో ఈ దేశాలు ప్రత్యక్షంగా పోటీ పడవు. గత యూపీఏ ప్రభుత్వ విధానాలు ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉండేవి. అప్పట్లో మనతో పోటీ పడే ఆర్థిక వ్యవస్థలతో అత్యుత్సాహంతో ఒప్పందాలు కుదుర్చుకోవడం వల్ల.. భారత్‌కు లభించిన ప్రయోజనాల కన్నా కోల్పోయిందే ఎక్కువ.
అంతేకాకుండా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకునే ముందు యూపీఏ ప్రభుత్వం సంబంధిత వర్గాలతో అర్థవంతమైన చర్చలు జరిపిన దాఖలాలు లేవు. కానీ మోదీ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా.. ఆర్థికవేత్తలు, పారిశ్రామిక సంస్థలు, నిపుణులు, వివిధ ప్రభుత్వ విభాగాలతో సమగ్రమైన సంప్రదింపుల తర్వాతే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంది. దాంతో మోదీ ప్రభుత్వం కుదుర్చుకున్న ప్రతి ఒప్పందానికీ పరిశ్రమ వర్గాల నుంచి విస్తృత ప్రశంసలు లభించాయి. ఈ ఒప్పందాలు ఇరుపక్షాలకు కొత్త అవకాశాలను కల్పించడమే కాకుండా.. దేశంలో కార్మికులు ఎక్కువగా ఆధారపడి ఉన్న రంగాలకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలను విస్తరించాయి. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలిపే దిశగా మన ప్రస్థానాన్ని ఈ ఒప్పందాలు వేగవంతం చేశాయి.

యూపీఏ హయాంలో ఆర్థిక వృద్ధి మందగించడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, వ్యాపార రంగంలో నైరాశ్యం నెలకొనడంతో.. ఐరోపా యూనియన్ సహా అభివృద్ధి చెందిన దేశాలు భారత్‌పై ఆసక్తిని కోల్పోయాయి. దీంతో వృద్ధిని వేగవంతం చేయగల, విస్తృత ఉపాధి అవకాశాలను సృష్టించగల, ఇరుపక్షాలకూ లాభదాయకమైన వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకునే విలువైన అవకాశాలను భారత్ కోల్పోయింది.
భారత్ - ఐరోపా యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతోపాటు మోదీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఇతర వాణిజ్య ఒప్పందాలు.. అస్థిరతకూ, నిశ్చయాత్మక నాయకత్వానికీ నడుమ వ్యత్యాసాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. గత ప్రభుత్వాలు సంశయిస్తూ, ప్రయోజనాల విషయంలో రాజీ పడగా... మోదీ ప్రభుత్వం మాత్రం మార్కెట్లను విస్తరించే, ఉపాధిని సృష్టించే, దేశ కీలక ప్రయోజనాలను కాపాడే ఒక విప్లవాత్మకమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దృఢమైన నాయకత్వం, వ్యూహాత్మక స్పష్టత ద్వారా కొత్త అవకాశాలను ఎలా అందిపుచ్చుకోవచ్చో, తద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో ఎలా నడిపించవచ్చో అన్న అంశాలకు ఇది స్పష్టమైన నిదర్శనం.

- రచయిత
పీయూష్ గోయల్
కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి



## ఫెడ్ రిజర్వ్ ఛైర్మన్‌గా కెవిన్ వాష్

- ట్రంప్ ప్రకటనతో అనూహ్య మార్పులు
- బంగారం, వెండి ధరలపై తీవ్ర ప్రభావం

**వాషింగ్టన్, జనవరి 31 :** తాజాగా బంగారం మరియు వెండి ధరలు అనూహ్యంగా పడిపోవడానికి కారణం కెవిన్ వాష్ అని ఆర్థిక విశ్లేషకులు గుర్తించారు. ట్రంప్ ఆయనను ఫెడరల్ రిజర్వ్ తదుపరి ఛైర్మన్‌గా నామినేట్ చేయడంతో గ్లోబల్ మార్కెట్లు ఆందోళనకై గురయ్యాయి. ఫెడరల్ రిజర్వ్ మాజీ గవర్నర్లు వడ్డీ రేట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తారని మార్కెట్ ఇన్వెస్టర్లు బాగా తెలుసు. వడ్డీ రేట్లు పెరిగే అవకాశం ఉన్నందున డాలర్ బలోపేతం ఎక్కువగా జరుగుతుందని అంచనా వేశాయి. దీని వల్ల ఇన్వెస్టర్లు భయాందోళనకు లోనై బంగారం, వెండి అమ్మకాలను భారీగా పెంచారు, ఫలితంగా ధరలు కుప్పకూలిపోయాయి. గతంలో కూడా ఫెడరల్ రిజర్వ్ గవర్నర్లు నామినేట్ అయ్యినప్పుడు బంగారం మరియు వెండి ధరల్లో మార్పులు నమోదయ్యాయి. సాధారణంగా, వడ్డీ రేట్లు పెరిగే సూచనలు వస్తే సౌకర్యవంతమైన ఇన్వెస్ట్‌మెంట్స్ పట్ల భయం పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో, భౌతిక ధాతువులకు దారిచూపే డిమాండ్ తగ్గిపోతుంది, తద్వారా మార్కెట్ ధరల్లో తగ్గుదల జరుగుతుంది. అంచనాలు, భవిష్యత్తు ధోరణులు మార్కెట్ విశ్లేషకులు, ఈ పరిస్థితి కొంతకాలం కొనసాగవచ్చు అని అంచనా వేస్తున్నారు. డాలర్ బలోపేతం పెరగడం, వడ్డీ రేట్లపై నష్ట భయం, అలాగే అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు బంగారం, వెండి ధరలకు ప్రభావం చూపుతాయి. ఇన్వెస్టర్లు సురక్షిత ఆస్తులపై దృష్టి సారిస్తే, ధరల పునరుద్ధరణ కొంత ఆలస్యమవుతుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తదుపరి చీఫ్‌గా ఆ విభాగం మాజీ అధికారి కెవిన్ వార్ష్ (55)ను నామినేట్ చేస్తున్నట్లు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ప్రస్తుత చీఫ్ జెరోమ్ పావెల్ పదవీకాలం మేలో ముగియనుండగా.. ఈ స్థానంలో కెవిన్ రానున్నారు. 2017లో ఫెడ్ చీఫ్‌గా పావెల్‌ను ఎంపిక చేసుకున్న ట్రంప్.. వడ్డీ రేట్లను త్వరగా తగ్గించడం లేదని ఆయనపై తీవ్ర విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. తాజా నిర్ణయంపై ట్రంప్ స్పందిస్తూ.. కెవిన్ తనకు చాలా ఏళ్లుగా తెలుసునని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన ఉత్తమ ఫెడ్ చీఫ్‌లలో ఒకరు కావడంలో సందేహం లేదన్నారు. ఆయన ఎప్పటికీ నిరాశపరచడని పేర్కొంటూ ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్టు చేశారు. అయితే, అధ్యక్షుడి నియామకానికి సెనేట్ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఫెడరల్ బోర్డు ఆఫ్ గవర్నర్స్‌లో కెవిన్ వార్ష్ 2006 నుంచి 2011 వరకు సభ్యుడిగా ఉన్నారు. 35 ఏళ్ల వయసులోనే ఆ బాధ్యతలు చేపట్టిన అతిపిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం స్టాన్‌ఫర్డ్ బిజినెస్ స్కూల్‌లో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.

## మిత్ర దేశాల వద్ద అప్పులు అడగటం

# సిగ్గుగా అనిపించింది

### పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



**ఇస్లామాబాద్ :** పాకిస్థాన్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. దీనినుంచి బయటపడేందుకు మిత్ర దేశాల వద్దకు వెళ్లి మరీ రుణాలు అడగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని తాజాగా ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫే అంగీకరించారు. అప్పులు అడగటం తనకు సిగ్గుగా అనిపించిందని వ్యాఖ్యానించారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ ఎగుమతిదారులు, వ్యాపారులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌తో కలిసి నేను రహస్యంగా మిత్ర దేశాల వద్దకు వెళ్లి అప్పులు అడిగాము. ఆ సమయంలో మాకు చాలా సిగ్గుగా అనిపించింది. రుణాలు తీసుకోవడం ఆత్మగౌరవానికి పెద్ద దెబ్బ. డబ్బులు ఇచ్చేవారు ఏం డిమాండు చేసినా సరే.. అడ్డు చెప్పలేని పరిస్థితి ఉంటుంది' అని షరీఫ్ అన్నారు. అయితే రుణాలు ఇచ్చే విషయంలో చాలా దేశాలు తమను నిరాశ పరచలేదన్నారు. పరిస్థితులతో సంబంధం లేకుండా పాక్‌కు మద్దతుగా నిలిచిన సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, చైనా వంటి మిత్ర దేశాలన్నింటికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం పెరిగిపోవడంపై షరీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ఆర్థికసాయం అందించిన దేశాల్లో చైనా మొదటి స్థానంలో ఉందన్నారు. మిత్ర దేశాల నుంచి అప్పులు కోరడంపై పాక్ ప్రధాని నిరాశ వ్యక్తంచేయడం ఇదేం తొలిసారి కాదు. గతంలో సౌదీ అరేబియా ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చినప్పటికీ.. మరిన్ని రుణాలు అడగడం తనను ఇబ్బంది పెట్టిందన్నారు.

## కాఫీ చైన్లపై దాడులకు

# ఎర్రకోట ఉగ్ర ముఠా కుట్రలు



**న్యూఢిల్లీ :** దిల్లీలో పేలుడు కేసును దర్యాప్తు చేసే కొద్దీ వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ పన్నిన అనేక కుట్రలు బయటపడుతున్నాయి. ఈ కేసుకు సంబంధించిన మరిన్ని విషయాలను దర్యాప్తు అధికారులు తాజాగా వెల్లడించారు. ఈ దాడికి పాల్పడిన వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్.. ప్రఖ్యాత కాఫీ చైన్లను లక్ష్యంగా చేసుకున్నట్లు విచారణలో వెల్లడయ్యిందన్నారు. భారత్‌లోని ప్రధాన నగరాల్లో ఉన్న ఓ ప్రఖ్యాత కాఫీ చైన్‌లలో ఉగ్రదాడులకు నిందితులు ప్రణాళికలు సిద్ధం చేశారని పేర్కొన్నారు. తాము అదుపులోకి తీసుకున్న వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ నాలుగేళ్లుగా చురుగ్గా ఉందని అధికారులు తెలిపారు. నాటినుంచి వారు ఉగ్రదాడులకు కుట్ర పన్నుతూ.. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలను తయారుచేస్తున్నారన్నారు. విదేశీ ఆయుధాలను కూడా నిందితులు కొనుగోలు చేశారన్నారు. వీటి కొనుగోళ్లకు పుల్వామా దాడి కుట్రదారుడు ఉమర్ ఫరూఖ్ భార్య అఫ్రా బీబీ సాయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణాల్లోని ముఖ్య నగరాల్లో రద్దీగా ఉండే ప్రాంతాల్లో నవంబర్, డిసెంబర్ నెలల్లో పలు ఉగ్ర దాడులకు ప్లాన్ చేశారన్నారు. అయితే అంతకుముందే వీరిని అదుపులోకి తీసుకోవడం వల్ల వాటిని ఆపగలిగినట్లు పేర్కొన్నారు. వీరితో సంబంధమున్న మరికొందరు అనుమానితుల పైనా నిఘా పెట్టామన్నారు.



## అమెరికా చెప్పే ప్రతిదానికి

# భారత్ తలాడించదు

### యూఎస్ రిటైర్డ్ కల్నల్

**యూఎస్ :** గత కొంతకాలంగా భారత్-అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్చలపై అమెరికా రిటైర్డ్ కల్నల్, రక్షణ రంగ నిపుణుడు డగ్లాస్ మక్‌గ్రెగర్ స్పందించారు. వాణిజ్య ఒప్పందాల కోసం అమెరికా చెప్పే ప్రతిదానికి భారత్ తలాడించదని అన్నారు. ఎందుకంటే సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశమూ ఇతర దేశాలతో చర్చలు జరపబోదన్నారు. మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాతో వ్యాపారం చేస్తుందన్న కారణంతో భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖపు మనస్తత్వాన్ని తెలియజేస్తోందని విమర్శించారు. అమెరికాతో భారత్ సంబంధాలపై మక్‌గ్రెగర్ మాట్లాడుతూ.. అమెరికా ఎప్పుడూ ప్రపంచదేశాలు తమతోనే ఉండాలి.. లేదా తమకు వ్యతిరేకంగా ఉండాలనే సిద్ధాంతాన్ని పాటిస్తుందన్నారు. ఎన్నో ఏళ్లుగా భారత్-రష్యాలు మిత్ర దేశాలుగా కొనసాగుతున్నాయని.. ఇప్పుడు వాటిని కలిసి వ్యాపారం చేయొద్దంటే అవి అమెరికాను వ్యతిరేకించే అవకాశం ఉందని పేర్కొన్నారు. మలేసియా వంటి దేశాలు యూఎస్‌తో వాణిజ్య ఒప్పందం కోసం తమ ప్రధాన విధానాల విషయంలో కూడా రాజీపడాల్సి వచ్చిందన్నారు. గ్రీన్‌లాండ్‌తో వ్యాపారం చేసే ఐరోపా దేశాల పైనా ట్రంప్ టారిఫ్‌లు విధించడాన్ని ప్రస్తావించారు. ఇలా ప్రపంచ దేశాలపై బెదిరింపులకు దిగుతూ.. ఇష్టం వచ్చినట్లు సుంకాలు విధిస్తే అమెరికాకే నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు.

## లాయర్‌గా నమ్మించి మోసం..

### ఆస్ట్రేలియాలో భారత విద్యార్థికి జైలు

**సిడ్నీ:** ఆస్ట్రేలియాలో ఓ భారతీయ విద్యార్థి జైలు పాలయ్యాడు. లాయర్‌గా నమ్మించి ఓ వ్యక్తిని ఆర్థికంగా మోసగించడంతో అతనికి రెండేళ్ల శిక్ష పడింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. భారత్‌కు చెందిన 28 ఏళ్ల ప్రదీప్.. విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియా లో నివసిస్తున్నాడు. ఉబర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సిడ్నీకి చెందిన ఒక ప్రముఖ న్యాయసంస్థ పేరిట నకిలీ సంస్థ ఏర్పాటుచేశాడు. ఈ క్రమంలో న్యాయసేవల కోసం తన వద్దకు వచ్చిన ఓ వ్యక్తిని మభ్యపెట్టి.. 2 లక్షల ఆస్ట్రేలియా డాలర్ల (రూ. 1.28 కోట్లు) మేర డబ్బు గుంజాడు. అతడి ప్రవర్తనపై అనుమానం వచ్చి బాధితుడు మరో న్యాయవాది వద్దకు వెళ్లడంతో ప్రదీప్ మోసం బయటపడింది. బాధితుడు చేసిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అయితే మోసగించిన సొమ్ములో 900 ఆస్ట్రేలియా డాలర్లను మాత్రమే స్వాధీనం చేసుకోగలిగారు. మిగతా సొమ్ముతో అతడు బంగారం కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో ప్రదీప్ దోషిగా తేలడంతో లివర్‌పూల్ స్థానిక న్యాయస్థానం అతడికి రెండేళ్ల జైలు శిక్ష విధించింది.


# డిపాజిట్లను, ఈక్విటీలను ఒకే రకంగా చూడాలి

## పన్నుల సమానత్వం పాటిస్తే మంచిది:ఎస్‌బిఐ చీఫ్

**ముంబయి, జనవరి 31 :** బ్యాంకు డిపాజిట్లు, ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ల నుంచి వచ్చే రిటర్నులపై పన్ను విషయంలో సమానత్వం ఉండాలని ఎస్‌బిఐ ఛైర్మన్ కోరారు. ఈ మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. మంబయిలో జరిగిన ఓ బ్యాంక్ ఈవెంట్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్ కు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పొదుపు సాధనాల విషయంలో ప్రపంచంలో ఎక్కడా అసమానతలు లేవని, భారత్‌లోనూ ఇదే విధానం ఉండాలన్నారు. ప్రస్తుతం బ్యాంకు డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయంపై పన్ను శ్లాబు ప్రకారం 30 శాతం వరకు పన్ను పడుతోంది. అదే లిస్టెడ్ ఈక్విటీలపై లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ కింద రూ.1.25 లక్షలు దాటాక 12.5 శాతం, షార్ట్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్‌పై 15-20 శాతం మాత్రమే పన్ను పడుతోంది. ఈ కారణంగానే మదుపుదారులు ఎక్కువ రిటర్నుల కోసం ఈక్విటీ మార్కెట్లవైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గుముఖం పడుతున్నాయని, రుణాల జారీకి నిధుల కొరత ఏర్పడుతోందని బ్యాంకర్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈక్విటీ, బ్యాంకు డిపాజిట్లను ఒకే విధంగా పరిగణించాలని శ్రీనివాసులు శెట్టి కోరారు.




ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్లకు గతంలో ఇచ్చిన పన్ను ప్రోత్సాహకాలు అప్పటి పరిస్థితులకు సరైనవే.. కావొచ్చని, ఇప్పుడు ఈక్విటీ మార్కెట్లపై ఆసక్తి పెరిగిన నేపథ్యంలో ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.






## సోషల్ మీడియా.. 'చిన్నారుల మెదళ్లను తినేస్తుంది' : అమితాబ్ కాంత్

దేశ యువత సోషల్ మీడియా విపరీత వాడకంపై ఇటీవలి ఆర్థిక సర్వే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ డిజిటల్ వ్యవసం ఆర్థిక దుష్పరిణామాలకు దారితీస్తుందని, వయసుపరంగా నియంత్రించాల్సిన అవసరం ఉందన్న సూచనలపై నీతిఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ ఏకీభవించారు. చిన్నారుల మెదళ్లను తీవ్రంగా దెబ్బతీస్తుందన్న ఆయన.. స్కూళ్లు, కాలేజీల్లో వీటి వాడకాన్ని నిషేధించాలన్నారు. "సోషల్ మీడియాలో వయోపరిమితి అవసరమని ఆర్థిక సర్వే సూచనతో వందశాతం ఏకీభవిస్తున్నా. ఇది చిన్నారుల మెదళ్లను తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఉత్పాదకతను, ఏకాగ్రతను తగ్గిస్తుంది. దీని ఫలితంగా దీర్ఘకాలంలో ఆన్‌లైన్‌లో ఉంటూ, వాస్తవిక ప్రపంచంలో కష్టపడి పనిచేయలేని తరం ఏర్పడుతుంది. ఇలా మనం వికసిత్ భారత్‌ను నిర్మించలేం. నిజానికి.. స్కూళ్లు, కాలేజీల్లో దీన్ని పూర్తిగా నిషేధించాలి" అని అమితాబ్ కాంత్ స్పష్టం చేశారు.




# బ్యాటర్ల తాండవం

## ఇషాన్ మెరుపు సెంచరీ
## చివరి టీ20లో సూర్యసేనదే పైచేయి

**తిరువనంతపురం :** కివీస్‌తో టీ20 సిరీస్‌ను టీమ్ఇండియా 4-1 ఆధిక్యంతో ముగించింది. హ్యాట్రిక్ విజయాలతో సిరీస్ గెలిచాక, నాలుగో టీ20లో షాక్ తిన్న భారత్.. శనివారం చివరి టీ20లో 46 పరుగుల తేడాతో నెగ్గింది. మొదట 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' ఇషాన్ కిషన్ (103; 43 బంతుల్లో 6x4, 10x6) విధ్వంసక శతకానికి.. కెప్టెన్ సూర్యకుమార్ (63; 30 బంతుల్లో 4x4, 6x6), హార్దిక్ పాండ్య (42; 17 బంతుల్లో 1x4, 4x6) మెరుపు ఇన్నింగ్స్‌లు తోడవడంతో భారత్ 5 వికెట్లకు 271 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఫెర్గూసన్ 2 వికెట్లు తీశాడు. ఛేదనలో కివీస్ కూడా దీటుగానే స్పందించినప్పటికీ.. లక్ష్యం అసాధ్యమైంది కావడంతో ఓటమి తప్పలేదు. ఆ జట్టు 19.4 ఓవర్లలో 225 పరుగులకు ఆలౌటైంది. ఫిన్ అలెన్ (80; 38 బంతుల్లో 8x4, 6x6) చెలరేగాడు. అర్ష్‌దీప్ 5 వికెట్ల ప్రదర్శన చేసినప్పటికీ భారీగా పరుగులిచ్చేయగా.. బౌలర్లకు కాళరాత్రిలా మారిన మ్యాచ్‌లో అక్షర్ పటేల్ (3/33) అదరగొట్టాడు. సూర్య 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'గా నిలిచాడు.



లక్ష్యాన్ని ఛేదించడం అసాధ్యంగా కనిపించినా.. కివీస్ మాత్రం పోరాటం ఆపలేదు. సిరీస్‌లో తొలి మ్యాచ్ ఆడిన ఫిన్ అలెన్, ఇప్పటిదాకా తనకు అవకాశం ఇవ్వనందుకు కివీస్ చింతించేలా రెచ్చిపోయి ఆడాడు. అతడి ధాటికి అర్ష్‌దీప్ తొలి 2 ఓవర్లలో 40 పరుగులు సమర్పించుకున్నాడు. అతను బుమ్రానూ వదిలిపెట్టలేదు. స్పిన్నర్ల బౌలింగ్‌లో మరింత చెలరేగాడు. మరో ఓపెనర్ సీఫర్ట్ (5) త్వరగా వెనుదిరిగినప్పటికీ.. రచిన్ (30; 17 బంతుల్లో 2x4, 2x6)తో కలిసి స్కోరు బోర్డును అలెన్ పరుగులు పెట్టించాడు. వీళ్లిద్దరి ధాటికి కివీస్ 8 ఓవర్లకే 100 దాటేసింది. ఈ ఊపు చూస్తే కివీస్ సంచలనం రేపుతుందా అనిపించింది. కానీ తర్వాతి ఓవర్లో అలెన్‌ను ఔట్ చేసి కివీస్‌కు బ్రేకులేశాడు అక్షర్. ప్రమాదకర ఫిలిప్స్ (7) ఎక్కువసేపు నిలవకపోవడం.. అర్ష్‌దీప్ ఒకే ఓవర్లో రచిన్, శాంట్నర్ (0)లను ఔట్ చేయడంతో కివీస్‌కు ఓటమి ఖాయమైపోయింది. తర్వాత మిచెల్ (26) కాస్త పోరాడాడు. 17 ఓవర్లకు 191/9 నిలిచిన కివీస్.. 200 మార్కును అందుకోవడం కష్టమే అనుకుంటే.. ఇష్ సోధి (33; 15 బంతుల్లో 1x4, 3x6) అనూహ్యంగా చెలరేగి స్కోరును 225 వరకు తీసుకెళ్లాడు.

### బాదుడే బాదుడు:

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. కివీస్ బౌలింగ్‌ను మామూలుగా ఆడుకోలేదు. తన సొంతగడ్డపైనా ఫామ్ అందుకోలేకపోయిన సంజు శాంసన్ 6 పరుగులకే వెనుదిరిగినా.. అభిషేక్ (30; 16 బంతుల్లో 4x4, 2x6) జట్టుకు మెరుపు ఆరంభాన్నిచ్చాడు. అతణ్ని ఫెర్గూసన్ బౌల్డ్ చేసి బ్రేక్ ఇచ్చినప్పటికీ.. పరుగుల జోరు ఎంతోసేపు ఆగలేదు. ఇషాన్ కిషన్.. అభిషేక్‌ను మించిన దూకుడుతో కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కెప్టెన్ సూర్య కూడా భారీ షాట్లతో రెచ్చిపోయాడు. వీళ్లిద్దరూ సింగిల్స్ తీసినంత




సులువుగా సిక్సర్లు, ఫోర్లు బాదేశారు. పదో ఓవర్లో సెంచరీ మార్కును దాటిన భారత్.. 13వ ఓవర్‌కే 150 దాటేసింది. 16 ఓవర్లకే 200 మార్కును చేరుకుంది. మధ్యలో సూర్య ఔటైనా.. కివీస్‌కు ఉపశమనం లేకపోయింది. ఇషాన్, హార్దిక్ బాదుడుతో స్కోరు ఎక్కడికో వెళ్లిపోయింది. 84 పరుగుల వద్ద ఒంటి చేత్తో ఇషాన్ కొట్టిన షాట్‌కు మిడ్ వికెట్‌లో బౌండరీ వద్ద ఫెర్గూసన్ క్యాచ్ అందుకునే ప్రయత్నం చేశాడు. కానీ బంతి అతడి చేతుల్లో పడి బౌండరీ అవతలికి వెళ్లడంతో సిక్సర్ అయింది. శాంట్నర్ వేసిన 17వ ఓవర్లో రెండు వరుస సిక్సర్లతో ఇషాన్ సెంచరీ పూర్తి చేయడం విశేషం. తర్వాతి ఓవర్లోనే అతను ఔటైనా.. హార్దిక్ చివరి ఓవర్లో వెనుదిరిగే వరకు విధ్వంసాన్ని కొనసాగించాడు. భారత ఇన్నింగ్స్‌లో ఫోర్లను (17) మించి సిక్సర్లు (23) నమోదవడం విశేషం.



## బంగారంపై రుణం.. వ్యక్తిగత రుణం
# ఏది మేలు?

ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో నగదు అవసరాలకై రుణాలపై ఆధారపడడం సహజమే. మీకు తక్కువ మొత్తంలో త్వరిత నగదు అవసరమైతే, రెండు రకాల రుణాలు అందుబాటులో ఉన్నాయి. అవి బంగారంపై రుణం, వ్యక్తిగత రుణం. రుణం తీసుకునే సందర్భంలో సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడంలో మీకు సహాయపడడానికి రెండింటినీ పోల్చి చూద్దాం.

### బంగారం రుణాలు

బంగారంపై రుణం..రుణ సంస్థలకు అత్యంత సురక్షితమైంది. కాబట్టి, చాలా రుణ సంస్థలు తక్కువ వడ్డీ రేట్లకు ఈ రుణం ఇవ్వడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయి. చాలా బ్యాంకులు, చీదీఖీజలు..ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం 50-70% వరకు లోన్-టూ-వాల్యూ(రాు౦) విష్పత్తిలో బంగారంపై రుణం అందిస్తున్నాయి. బంగారంపై రుణం లభించడానికి ప్రాసెసింగ్ వ్యవధి కూడా చాలా తక్కువ. కనీస డాక్యుమెంటేషన్ సరిపోతుంది. క్రెడిట్ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకోరు. అయితే, రుణాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, బ్యాంకు..రుణగ్రహీతకు సంబంధించిన తాకట్టు బంగారాన్ని వేలం వేసి రుణ రికవరీ చేసుకుంటుంది.

### వ్యక్తిగత రుణం

ఈ రుణానికి తాకట్టుగా ఎటువంటి పూచీకత్తు సమర్పించాల్సిన అవసరం లేదు. బ్యాంకులు..దరఖాస్తుదారుడి క్రెడిట్ స్కోరు, రుణాన్ని చెల్లించే ఆర్థిక సామర్థ్యం, వయసు వంటి కీలకాంశాలను మాత్రం పరిగణనలోకి తీసుకుంటాయి. అయితే, ఈ రుణాలపై బ్యాంకులు వసూలుజేసే వడ్డీ రేట్లు ఇతర రుణాలకంటే అధికంగానే ఉంటాయి. బ్యాంకులు..దరఖాస్తుదారుడి ఆర్థిక నేపథ్యాన్ని క్షుణ్ణంగా అంచనా వేస్తాయి. కాబట్టి, రుణ ఆమోదం పొందడానికి ఎక్కువ సమయం పట్టొచ్చు. అయితే, క్రెడిట్ స్కోరు, ఆర్థికపరమైన విషయాల్లో మెరుగ్గా ఉండే వారికి ఇన్‌స్టంట్ ప్రీ అప్రూవ్డ్ పర్సనల్ లోన్ లభించే అవకాశాలు ఎక్కువే.

## ఈఎంఐ ఆలస్యమైతే
# ఏం జరుగుతుంది?




మన దేశంలో చాలామందికి నగదు ప్రవాహం మారుతూ ఉంటుంది. జీతం పడటం ఆలస్యం కావడం, అనుకోని వైద్య ఖర్చులు లేదా ఇతర అత్యవసరాలు వల్ల నెలవారీ చెల్లింపుల చక్రం దెబ్బతినే అవకాశం ఉంది. ఈఎంఐను నిర్ణీత తేదీనాడు చెల్లించనప్పుడు.. ఆ తర్వాత రుణదాత ఎంత వేగంగా, బాధ్యతగా స్పందించారన్నదే దీర్ఘకాలిక ప్రభావాన్ని నిర్ణయిస్తుంది.

- ఒక్కసారి వాయిదాను తప్పినంత మాత్రాన బ్యాంకులు రుణగ్రహీత సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయవు. క్రెడిట్ బ్యూరోలు ఒక వ్యక్తి దీర్ఘకాలిక చెల్లింపు ప్రవర్తనను గమనిస్తాయి. కానీ, అప్పుడప్పుడు జరిగే పొరపాట్లను ప్రామాణికంగా తీసుకోవు.
- ఒక ఈఎంఐ ఆలస్యమైనప్పటికీ, 30 రోజుల్లోపు దాన్ని చెల్లించిన వారి క్రెడిట్ స్కోరుపై పెద్దగా ప్రభావం ఉండదు. లేదా తాత్కాలికం మాత్రమే. అదే పనిగా ఆలస్యం చేయడం లేదా స్పందించకుండా మౌనంగా ఉండిపోవడం వల్ల జరిమానా పడుతుంది. రికవరీ చర్యలు, క్రెడిట్ స్కోరు శాశ్వతంగా పతనం కావడం వంటివి జరుగుతాయి.

### ఏం చేయాలి?

- ఈఎంఐ తప్పిన సందర్భంలో చేయాల్సిన ముఖ్యమైన పని.. బ్యాంకును సంప్రదించడం..
- రుణగ్రహీతలు వెంటనే తమ రుణదాతను సంప్రదించి, తమ పరిస్థితిని వివరించాలి. అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయాలను అన్వేషించాలి.
- మంచి చెల్లింపుల చరిత్ర ఉన్న రుణగ్రహీతలకు.. చెల్లింపు తేదీని మార్చడం, పాక్షిక చెల్లింపులు లేదా తాత్కాలిక ఉపశమన పద్ధతుల ద్వారా బ్యాంకులు వెసులుబాటు కల్పిస్తాయి.
- చాలామంది భయంతోనో, సరైన సమాచారం లేక.. బ్యాంకులను సంప్రదించరు. ఒక్క ఈఎంఐ చెల్లించకపోతే క్రెడిట్ చరిత్ర దెబ్బతింటుందని భావిస్తారు. కానీ, ఇది అపోహే.

## సూర్యకుమార్ కెప్టెన్సీలో హిట్‌మ్యాన్ ఛాయలున్నాయి

### మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్




కెప్టెన్సీ విషయంలో సూర్యకుమార్ యాదవ్‌కు రావాల్సినంత క్రెడిట్ రావడం లేదని.. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు. కెప్టెన్‌గా సూర్య స్టైల్‌లో రోహిత్ శర్మ ఛాయలు ఉన్నాయని అతడు అన్నాడు. 'సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్‌గా అద్భుతమైన రికార్డ్ ఉంది. టీ20 ఫార్మాట్లో కెప్టెన్‌గా అతడికి విజయాల శాతం 84. ఇది చాలా ఎక్కువ. కానీ మనం సూర్యకుమార్‌కు ఇవ్వాల్సినంత క్రెడిట్ ఇవ్వడం లేదు. అలాగే సూర్యకుమార్ యాదవ్ బౌలర్ల కెప్టెన్. అతడిలో రోహిత్ శర్మ ఛాయలున్నాయి. అతడు బౌలర్లపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తాడు. జట్టు కోసం సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటాడు' అని ఇర్ఫాన్ పఠాన్ పేర్కొన్నాడు. 'సూర్యకుమార్ యాదవ్ సానుకూల దృక్పథంతో ముందుకుసాగాలి. కెప్టెన్‌గా అతడు కచ్చితంగా వరల్డ్‌కప్ ఆడతాడు. కానీ బ్యాటర్‌గా సూర్య పరుగులు రాబట్టాల్సి ఉంది. అది అతడికి ఎంతో కీలకం' అని ఇర్ఫాన్ విశ్లేషించాడు. కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ రికార్డ్ అద్భుతంగా ఉన్నప్పటికీ, అతడు కొంతకాలంగా ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. ముఖ్యంగా 2025లో అతడు తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. 21 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 218 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే టీ20 వరల్డ్‌కప్ 2026కు ముందు సూర్య తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో రెండు, మూడు టీ20ల్లో వరుసగా రెండు హాఫ్‌సెంచరీలు సాధించాడు.

## సచిన్‌తో ముచ్చటించిన
# ఇండియా అండర్-19 క్రికెట్ జట్టు



భారత అండర్-19 క్రికెట్ జట్టు.. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సచిన్ తెండుల్కర్‌తో (ఝఎష్ట్రఱఅ ఎవఅఎబశ్రీఝతీ) వర్చువల్‌గా సమావేశమైంది. ఆదివారం భారత్, పాకిస్థాన్‌తో సూపర్‌సిక్స్‌లో భాగంగా తలపడనుంది. సచిన్‌తో జట్టు సమావేశమైన ఫొటోలను బీసీసీఐ సోషల్ మీడియాలో పంచుకుంది. 'తర్వాతి తరానికి ఇదో అమూల్యమైన అనుభ వం. విజయం పొందేందుకు, క్రీడలో దీర్ఘకాలం కొనసా గేందుకు అవసరమైన ముఖ్యమైన అంశాలపై అవగాహన పొందారు' అని బీసీసీఐ ఆ పోస్టులో పేర్కొంది. 'సాంకేతిక నైపుణ్యాలు, ఫిట్‌గా ఉండటానికి మాత్రమే పరిమితం కాకుం డా.. దృష్టి కేంద్రీకరించడం, క్రమశిక్షణ, వినయం, విజయం లో పాతుకుపోవడానికి ఉన్న ప్రాముఖ్యాన్ని కూడా ఇది వివరిస్తుంది' అని జోడించింది. సచిన్ తెండుల్కర్ తన కెరీర్‌లో ఆరు వరల్డ్‌కప్ టోర్నమెంట్లలో పాల్గొన్నాడు. అత్యధిక వరల్డ్‌కప్‌లు ఆడిన బ్యాటర్‌గా రికార్డ్ సృష్టించాడు. అతడు 45 వరల్డ్‌కప్ మ్యాచుల్లో 2,278 పరుగులు సాధించాడు. అలాగే 2011 వరల్డ్‌కప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. సచిన్ 2012లో వన్డేల నుంచి, 2013లో తన కెరీర్‌లో 200వ టెస్ట్ మ్యాచ్ అనంతరం ముంబయి వాంఖడే స్టేడియంలో అంతర్జాతీయ క్రికెట్‌కు తన రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే.

www.rajamudranews.com
రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## మారుతితో ప్రభాస్ మరో సినిమా..

### క్లారిటీ ఇచ్చిన టీమ్

మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా వచ్చిన చిత్రం 'ది రాజాసాబ్'. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఫలితాన్ని అందుకోకపోవడంతో ప్రభాస్ ఆయన దర్శకత్వంలో మరో ప్రాజెక్ట్ చేయనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. భారీ స్థాయిలో హోంబలే ఫిల్మ్స్ దీన్ని నిర్మించనున్నట్లు ప్రచారం జరిగింది. తాజాగా వాటిపై టీమ్ స్పందించింది. అవి రూమర్స్ మాత్రమేనని స్పష్టం చేసింది.

# శ్రీవారిని దర్శించుకున్న అనిల్ రావిపూడి

### తదుపరి చిత్రం వివరాలు త్వరలోనే వెల్లడిస్తా



టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం భారీ విజయం పట్ల కృతజ్ఞతగా స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడానికి ఆయన తిరుమల వచ్చారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన అనిల్ రావిపూడి తన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన నెక్స్ట్ మూవీపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, మరో 10 నుంచి 15 రోజుల్లో అధికారికంగా అప్‌డేట్ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఫిల్మ్ నగర్ సమాచారం ప్రకారం, అనిల్ తన తదుపరి చిత్రాన్ని విక్టరీ వెంకటేష్‌తో చేసే అవకాశం ఉంది. ఇది ఒక భారీ మల్టీస్టారర్ అని, ఇందులో తమిళ స్టార్ కార్తీ లేదా మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నటించే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు ఎక్కువగా ఎంటర్టైన్మెంట్ చిత్రాలే అందించిన అనిల్, ఈసారి పూర్తిగా కొత్త జానర్‌లో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ వేగంగా జరుగుతోంది.



## భగవంతుడి మూవీలో ఫరియా డిఫరెంట్ రోల్

'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది. ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది. ఈ సినిమాలో ఆమెకు నటన పరంగా కూడా మంచి స్కోప్ ఉన్నట్టు టీజర్ స్పష్టంగా చెబుతోంది. ఒకవైపు ప్లలెటూరి అమ్మాయి అమాయకత్వం, మరోవైపు ధైర్యంగా నిలబడే మహిళగా ఆమె చూపించబోయే షేడ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.జిజి విహారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఫరియా మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా లేదా అన్నది చూడాలి.

# నా రాజకీయ ప్రవేశం ప్రభావం పడుతుందనుకున్నా

### జన నాయగన్ విడుదలపై నటుడు విజయ్



విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' చిత్రం వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దర్శక నిర్మాతలు దీనిపై స్పందించగా.. తాజాగా విజయ్ ఈ విషయంపై మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'జన నాయగన్'కు ఇలా జరగడం చాలా బాధగా ఉందన్నారు. నా నిర్మాతల గురించి నాకు బాధగా ఉంది. నేను రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాకు ఇలా చేస్తున్నారు. నా కారణంగా నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయరంగంలోకి రాకముందే వీటన్నిటికీ సిద్ధమయ్యాను. నా సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించాను' అని తెలిపారు. ఈ సినిమా నిర్మాత వెంకట్ కె.నారాయణ కూడా దీని విడుదల ఆలస్యం కావడంపై ఇటీవల బాధపడ్డారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించినట్లు చెప్పారు. కానీ, పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సెన్సార్ సమస్య వల్ల ఈనెల 9న విడుదల కావాల్సిన 'జన నాయగన్' వాయిదా పడింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించగా.. నిర్మాణసంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌నే ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈనెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మరోసారి దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.

## చిత్రపరిశ్రమలో సెక్స్ వేధింపులు

### తమ్మారెడ్డి వ్యాఖ్యలతో కుదుపు



చిత్రసీమలో మరోమారు క్యాసింగ్ కౌచ్ దుమారం రేపుతోంది. తాజగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు ఒక్కరిగా చిత్ర పరిశ్రమను కుదిపేశాయి. క్యాస్టింగ్ కౌచ్ లేదని చిరంజీవి అనగనే, గాయని చిన్మయి ఉందనేశారు. 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలే మని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమీందా రులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సిని మాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగు తోందని ఆయన కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చు కోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకు లు, నటులు వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయ పడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. పరిశ్రమలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా సమస్య వస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.




## మరోమారు జంటగా శివాజీ, లయ


### నేరుగా ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.

టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ చాలా కాలం తర్వాత జంటగా నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లకు రాకుండా నేరుగా డిజిటల్ వేదికగా విడుదలవుతోంది. అయితే ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ దక్కించుకోగా.. తాజాగా స్ట్రీమింగ్ వివరాలను వెల్లడించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది.ఒకప్పుడు వెండితెరపై సూపర్ హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న శివాజీ, లయ కాంబినేషన్ అనగానే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'స్వయంవరం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి చిత్రాల్లో వీరి కెమిస్ట్రీకి మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడు మళ్ళీ ఒక వెరైటీ టైటిల్‌తో, క్రైమ్ ఎలిమెంట్స్ కలిసిన కామెడీ ఎంటర్‌టైనర్‌తో వీరు రాబోతుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.

### అమ్మానాన్నల విడాకులు

## పాఠం నేర్పాయి

### నటి శృతిహాసన్ భావోద్వేగం



కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com